Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 3-2-1945 No, 252

316169

సౌత్ ఇండియన్ రైల్వే

కుంభకోణములో మహా మాఘం ఉత్సవము

కుంభకోణములో 1945 ఫిబ్రవరిలో జరుగనున్న మహా మాఘం ఉత్సవమునకు ప్రత్యేకపు ఏర్పాట్లేమియు చేయవలసినదనియు, ప్రత్యేకముగ రైళ్లేమియు నడపవలసినదనియు సౌత్ ఇండియన్ రైల్వే అధికారులకు తెల్ప మిక్కిలి నిర్బంధించుచున్నారు. రైలుబండ్లలో జనము పెరిగిపోకుండుటకు గాను ప్రతి స్టేషనులోను టిక్కెట్లు చాల తగ్గింపబడును. కాబట్టి ఈ ఉత్సవము కొరకై కుంభకోణము పోదలచిన ప్రజలను రైలుబండ్లలో ప్రయాణముచేయవద్దని హెచ్చరించుచున్నాము. యుద్ధ పరిస్థితులవలన ఈ రైల్వే వారిట్లు నిర్ణయించవలసి వచ్చినది. ఇది ఎంతయు ఖేదింపవలసిన దైనను, తప్పనిసరిమై యున్నది.

పోలిష్ సమస్య: స్టాలిన్ పరిష్కారయత్నం

ప్రముఖ రాజకీయవేత్తలకు మాస్కో కురమ్మని ఆహ్వానం

లండన్, ఫిబ్రవరి 1: పోలిషు సమస్యతో తొలగించడానికి కనిమార్షల్ స్టాలిన్ స్వయంగా పూనుకున్నట్లు ఈ రాత్రి రాజకీయ బృందాల్లో అనుకుంటూన్నారు. ముఖ్య పోలిషు పార్టీ నాయకులను లుబ్లిన్ కమిటీలో లేనివారిని మాస్కో రమ్మని పిలిచాడట.

పోలిష్ ప్రభుత్వం చర్య

లండను, ఫిబ్రవరి 1: లుబ్లిన్ ప్రభుత్వాన్ని నిన్న చెకుస్లువకియా ప్రభుత్వం అమోదించినందున ఈ ప్రభుత్వంతో ఇక్కడి పోలిషుప్రభుత్వం సంబంధాలు తెంచుకున్నది. చెకుస్లువక్ ప్రజలయెడ వైఖరి ఏమీ మారలేదనీ, వారితో పోలిషుజాతి ఐకమత్యంగా ఉండటానికే పాటుబడుతుందనీ ప్రకటించింది.

జెకోస్లావాకియా ఆమోదం

లండను, జనవరి 31: వార్సాలో యిప్పుడు తాత్కాలికంగా ఏర్పాటు చేయబడిన కొత్త పోలెండు ప్రభుత్వాన్ని ఆమోదించుటకు లండనులోని జెకోస్లావాకియా ప్రభుత్వం తీర్మానించింది. కొత్త పోలెండు ప్రభుత్వంతో రాయబార సంబంధములకు కూడా ఏర్పాటు చేసుకోటానికి సంకల్పించింది.

ఆర్. ఏ. యఫ్. విమానాల చర్య

ఆర్. ఏ. యఫ్. విమానాలు ప్రతిరోజు మాండలే రోడులో గల శత్రు రక్షణాలను తీవ్రంగా బాంబు చేస్తున్నాయి. ఈ విమానదాడులు అయ్యాక మెట్టబలాలు ముందుకు వెళ్లి ఆ శత్రుస్థావరాలను ముట్టడిస్తున్నాయి. శత్రు సైనికులు చాలామంది హతులగుచున్నారు. కాబ్వెట్ అను జపాను స్థావరంలో వంకుపైగా జపాను సైనికుల శవాలు గోతులలో కన్పించాయి.

14 వ సేన చర్యల ఫిలిం

14 వ సేన చర్యలను చలన చిత్రాల రూపంగా ప్రచురించుతూ ప్రదర్శించటానికి బర్మా యుద్ధచర్యలను ఫిలిం తీసే నిమిత్తం ఉద్దండులైన 6 గురు బ్రిటిషు సినిమా ఫోటోగ్రాఫర్లు పనిచేయుచున్నారు.

మాండలేకు 13 మైళ్లలో...

అరకాన్‌లో మిత్రసేనల విజయాలు

క్యాండి, ఫిబ్రవరి 1: మాండలేకు 13 మైళ్లు నైరుతిలో 14 వ సేన ప్రబలశత్రు నిరోధం యెదుర్కొంటూ ఉంది:

అరకాన్‌లో అక్యాబుకు ఉత్తరాన శత్రువు తన రహదారులను భద్రంగా ఉంచుకొనే నిమిత్తం ప్రయత్నిస్తున్న స్థలంలో 15 వ మిత్రదళం ఒక శత్రుస్థావరాన్ని స్వాధీన పరచుకుంది.

కాంగా ఆక్రమణ

పంకులసమరం జరిగినమీదట మనవారు జనవరి 31 వ తేదీని కాంగా అనే స్థలం ఆక్రమించారు. ఈ ప్రాంతాన శత్రువుకు విశేష ఆయుధబలం ఉండేకారణంచేత నష్టాలెక్కువ చేకూరినప్పటికీ ధీరంగా తిరుగుదాడులు జరుపుచున్నాడు.

అక్కడికి ఉత్తరాన పశ్చిమాఫ్రికా సైనికులు శత్రువును దక్షిణదిశగా యింకా తరుముచున్నారు. మిత్రబలాలు మిస్ బ్యాను సమీపిస్తున్నాయి. ఈ స్థలానికి యమాంగ్ నదికి తూర్పుగా గల బోతా అనే స్థలం యిదివరకే చేరారు.

క్యౌక్సె ప్రాంతాన శత్రు సంహార కార్యం సాగుతూఉంది. విరావతి పశ్చిమాన కౌబ్వెటు వద్ద శత్రు ప్రతిఘటన అంతమైంది. బర్మాలోడ్డు వద్ద పహారా దళాల సంఘర్షణలలో నిన్న మన సైనికులు శత్రువును అపారనష్టాలు కలుగజేశారు.

కాంగాలో శత్రునష్టాలు

బర్మాలో అత్యంత భీకరంగా 9 రోజుల పాటు జరిగిన యుద్ధంలో జపానువారు కాంగాను గోల్పోయారు. దీనివల్ల ఉత్తర అరకాన్‌ను నుంచి వారి పలాయన మార్గం బంద్ అయింది 15 వ భారతీయ దళము జనవరి 30 వ తేదీని కాంగాను ఆక్రమించుకొని టాగపుకోస్తా రోడును భేదించగల్గింది. కాంగాకును, మోయాహోకును మధ్య చక్రబంధములో చిక్కుకొన్న జపాను సైనికులు యిక యుద్ధ సామగ్రి గొంపోటాకి యిప్పుడు వారికి ఏరస్తాయున లేదు. అక్కడ గాయపడి యున్న సుమారు 2000 సైనికులను ఖాళీ చేయుట కూడా మార్గం లేకున్నది. మన సైనికనష్టాలు కూడా తక్కువ కాకపోయినప్పటికీ గాయపడ్డవారిని తోడరగా ఆసుపత్రులకు పంపటానికి అవకాశం ఉంది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

అమెరికాలో సన్మానాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 1: జాతీయ స్త్రీ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ గారి గౌరవార్థం విందు జరిపారు. ఫ్రెన్స్వేలియా మాజీ గవర్నరు పతి మోనిస్ గిఫర్డు ఏర్పాటుచేసారు. యీ రాత్రి శ్రీమతి పండిట్ గారిని విందుకు పిలిచియున్నారు. నిన్న రాత్రి అమెరికా కాంగ్రెస్ వారుల సభలో ప్రసంగించినది. అమెరికా వారంతా వాషింగ్టన్‌నుంచి న్యూయార్కుకు బయల్దేరి ఉపన్యాసాలివ్వటానికి యితర ప్రదేశాలలో పర్యటనం గావింపగలరు. (రాయిటర్)

నింబల్ రైల్వేస్టేషను దహనం కేసు

ముగ్గురు ముద్దాయిల విడుదల

హుబ్లీ, ఫిబ్రవరి 1: 1942 సంవత్సరము ఆగస్టు అల్లరుల సమయమున బిజపూరు-షోలాపూరు లైనుమీదనున్న నింబల్ రైల్వేస్టేషనుకు నిప్పు పెట్టారని నేరం మోపింపబడిన చవకాపప్పు అంబ్రీ, గురుబాసప్ప చిక్కాగగి, శివరాయ్ చిక్కాగగి అను వారలు బిజపూరు రెసిడెంటు మేజిస్ట్రేటు విడుదల చేసెను. (ఆ. ప్రె.)

పోలీసు కాన్‌స్టేబులుకు నెల కఠిన శిక్ష

శత్రువుకు ఉపయోగపడే అంశం ఉత్తరంలో వ్రాసినందుకు

విశాఖపట్నం, జనవరి 31: గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా, దాచేపల్లి వాస్తవ్యుడు కోలా పయిదులేర్డ్డి అను నాతనికి శత్రువునకు సహాయపడు ఆశయములు ఉత్తరములో వ్రాసినాడను నేరముపై అబ్దుల్ రసూల్ అను ఒక పోలీస్ కాన్‌స్టేబులుకు డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు ప్రకారం స్థానిక ఎడిషనల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేటు శ్రీ దేవగుప్తాపు సూర్యనారాయణ బి. యే. గారు నెల రోజులు కఠినశిక్ష విధించారు. (స్వ. వి.)

ఫుడ్ ఇన్స్పెక్టరుకు 6 నెలల ఖైదు

లంచం పుచ్చుకున్నారని నేరం

ఏలూరు, ఫిబ్రవరి 1 తాడేపల్లి గూడెంలో ఫుడ్ అండ్ లోడింగ్ ఇన్స్పెక్టరుగా పనిచేస్తున్న గజల్లి రామనరసింహారావు గారిపై, ఇండియన్ పనల్ కోడ్ 161 వ సెక్షను కింద (లంచము తీసుకున్నారనే నేరంపై) కేసు పెట్టగా ఏలూరు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటుగారు 6 నెలలు కఠిన శిక్ష విధించారు. అప్పీలులో పశ్చిమ గోదావరిజిల్లా సెషన్సుజడ్జి శిక్షను ఖాయపరిచారు. రామ నరసింహారావుగారు ఏలూరులో 2 మిలు యజమాని వద్దకు 100 లు లంచం పుచ్చుకున్నారని నేరారోపణ జరిగింది (స్వ. వి.)

దేశభక్తుని 80 వ జన్మదినోత్సవం

గుంటూరు ప్రజాసంఘంవారు సత్కారం చేస్తారు

గుంటూరు, ఫిబ్రవరి 1: దేశభక్తులు [illegible] గారి 80 వ జన్మదినోత్సవ సందర్భంలో గుంటూరు పురప్రజలు సంఘము ఈ ఫిబ్రవరి 5 తేదీన సత్కారపత్రము సమర్పించెదరు (స్వ. వి.)

జర్మన్ రిజర్వుదళాల ప్రయోగం

బెర్లిన్‌పైరష్యన్‌సేనలవిజృంభణ: డాన్జిగ్‌కు 7½ మైళ్లలోయుద్ధసంరంభం

మాస్కో, ఫిబ్రవరి 1: సోవియెట్ సేనలు డాన్జిగ్‌నగరానికి 7½ మైళ్లలో పోరాడుతున్నవని రష్యన్ అధికారప్రకటన తెలియజేస్తున్నది. బోరన్‌పట్టణం రష్యన్ సేనల వశమైందని మార్షల్ స్టాలిన్ ప్రకటన. ఇది వార్సాకు వాయవ్యంగా 115 మైళ్లలో వున్నదుర్గం. మార్షల్ రుకోవ్ సేనలు ఇటీవలలో దీనికి దక్కవాటుగా పురోగమించినవి.

క్యూస్ట్రిన్ పట్టణానికి వాయవ్యంగా రష్యన్ సేనలు ఓడర్‌నదిని చేరినవని జర్మన్ ప్రకటన. బ్రాందెన్‌బర్గ్ రాష్ట్రంలోని స్వేరిన్ పటణం రష్యనులవశమైంది. లెజ్నోకు పశ్చిమంగా జర్మనీ సరిహద్దును రష్యనులు దాటారు. లెజ్నో గ్లాగోకు ఉత్తరంగా వున్నది.

జర్మనీలో నిల్వవున్న కేంద్ర రిజర్వులనుంచి పెద్దపెద్దదళాలను మార్షల్ రుకోవ్ సేనలపై ప్రయోగించడమైనదని జర్మన్ వార్తాసంస్థ మిలిటరీ విలేఖరి కర్నల్ ఎర్నెస్ట్ ఫాన్ హోవర్ ప్రకటిస్తున్నాడు.

ల్యూబెక్ పరిసరాలలో

ఓడర్ నదిపడ్డునవున్న జర్మన్ రక్షణలను భేదించి రష్యనులు ల్యూబెక్ పట్టణ పరిసరాలను చేరారు. బ్రెస్లాకు ఉత్తరంగా సోవియెట్ బలాలు నదిని దాటినవి. మార్షల్ కోనెవ్ సేనల జృంభణను గురించి మాస్కో రేడియో ఏవిధమైన ప్రకటననూ చేయడంలేదు.

ష్వీన్ పట్టణం రస్తాలకు, రైలు మార్గాలకు కూడలి. ఇది పోజ్నాన్-బెర్లిను రైలుమార్గంలో వార్తీనది దక్షిణపు ఒడ్డున వున్నది. లెజ్నో పట్టణం కూడా రహదార్లకు కూడలే. ఇది జర్మనీ సరిహద్దుకు ఐదుమైళ్లలో వున్నది.

కొత్త రష్యన్ బలాలు

కెర్జ్నేనదిపైగా క్యూస్ట్రిన్ పట్టణంపై విజృంభిస్తూన్న సోవియెట్ సేనలకు అదనపు మోటార్ దళాల సహాయం అందింది. క్యూస్ట్రిన్ పట్టణం ఓడర్ నది తూర్పు ఒడ్డున బెర్లిన్‌కు 50 మైళ్లలో వున్నది. లాండ్స్‌బర్గ్‌నుంచి తప్పనిసరులు ఖాళీచేసినట్లు జర్మనులు అంగీకరిస్తున్నారు.

జర్మన్ మిలిటరీ వ్యాఖ్యాత కర్నల్ ఎర్నెస్టు ఫాన్ హోవర్ ఇలాకూడా తెలియజేస్తున్నాడు:

మార్షల్ రుకోవ్ సేనల అగ్రదళాలపై జర్మన్ రిజర్వు దళాలను ప్రయోగించి వాటి పురోగమనాన్ని అరికట్టడమైనది. రష్యన్ టాంకుబలాల పెన్వెంటు సేనపన్నున్న కాల్వలవలలతో జర్మన్ సేనలు తలపడి పోరాడుతున్నవి. పోజ్నన్ పట్టణంలోకి సోవియెట్ సేనలు జతుప్రదంగా ప్రవేశించ గలిగినవి. బ్రెస్లాకు వాయవ్యంగా 35 మైళ్లలో జరుగుతున్న బ్రహ్మాండమైన యుద్ధంలో ఉభయపక్షాలు అదనపు సైన్యాన్ని ప్రయోగించినవి. ఓడర్ నదిపై రష్యనులు స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు జర్మన్ ప్రకటనలనుబట్టి తెలుస్తున్నది. బెర్లిన్ దిశగానే గాకుండా ఇక్కడకూడా రష్యనులు బలాలను కేంద్రీకరించి కొత్త ముట్టడికి సంసిద్ధపడుతున్నారు (3. పేజీలో)

బెర్లిన్ నగరస్థితి

నాజీ ప్రభుత్వం ఖాళీ చేస్తుందా?

లండన్, ఫిబ్రవరి 2: బెర్లిన్ నగరంలోని రాజకీయవేత్త లందరినీ మ్యూనిక్‌కు వెళ్లవలసిందని నాజీ అధికారులు కోరినట్లు మాస్కో రేడియో ప్రకటిస్తున్నది.

జర్మన్ రాజధానిలోని జపాన్ రాయబార కార్యాలయోద్యోగులు, ఇతర విదేశీ రాజకీయోద్యోగులు బెర్లిన్‌ను ఖాళీచేశారని స్విస్ పత్రిక "ట్రిబ్యూ డీ జెనీవ్" ప్రకటన.

బెర్లిన్ నగరాన్ని ప్రజలు, ఉద్యోగులు ఖాళీచేసి పారిపోతున్నారనే వదంతులు నిజమైనవికావని రైష్ ప్రచారకశాఖ సహాయమంత్రి హెల్మిట్ సండర్మన్ తెలియజేస్తున్నాడు. రష్యన్ సేనల లక్ష్యం బెర్లిన్ ఆక్రమణేనని, ఎరదు దెబ్బ కొట్టడానికి బెర్లిన్ సంసిద్ధపడుతున్నదనీ ఇతరు విదేశీ పత్రికా ప్రతినిధుల సమావేశములో ప్రకటించాడు.

* * *

బెర్లిన్ నగరం చుట్టూ రక్షణకై అగడ్తలను ఏర్పాటు చేస్తున్నట్లు జర్మను విదేశవార్తా సంస్థ ప్రకటన. జర్మను రాజధానిలో ఇప్పటి వరకు ముళ్ల తీగెల ఏర్పాట్లు జరగలేదనీ, ప్రతి కట్టడాన్నీ దుర్గంగా మార్చి వేయడానికి నగరవాసులు సన్నాహం జడుపుతున్నారనీ కూడా ఇదే ప్రకటన తెలుపుతున్నది. రైష్ రాజధాని పరిసరాలలో బలీయమైన రక్షణలు ఏర్పాటుపుతున్నవి.

* * *

మ్యూనిక్‌కు వెళ్లిపోవలసిందని బెర్లిన్‌లోని స్విస్ రాయబారవర్గానికి వర్తమానం ఎవరీరాలేదని జ్యూరిక్‌లోని రాయిటర్ విలేఖరి ప్రాస్తున్నాడు: రష్యనులు ఆక్రమించినప్పటికీ ఈ రాయబారోద్యోగులు బెర్లిన్‌లోనే వుండడానికి నిశ్చయించుకున్నారు.

* * *

ఆస్ట్రియా సరిహద్దులో బవేరియన్ పర్వత ప్రాంతంలో వున్న ఓబర్‌సాల్జ్‌బర్గ్‌కు నాజీ ప్రభుత్వం బెర్లిన్‌నుంచి బహుశా మారవచ్చునని రాజధానిలోని తాటస్థ్య వర్గాలవారు అనుకుంటున్నారు. ఈ బవేరియన్ పర్వతాల సమీపంలోనే హిట్లర్ కార్యాలయం వున్నది.

12000 మంది హంగేరియన్ యూదులు స్విట్జర్లెండుకు విపరీతమైన చలిబాధలో కాలినడకన ప్రయాణమై వెళ్లుతున్నారు. వీరు వందలకొద్దీ మార్గమధ్యంలో మరణిస్తున్నారు.

రష్యనులను అరికట్టడంతూర్పునా? పశ్చిమాన్నా?

బెర్లిన్‌నగర ముట్టడిస్థితి

స్టాక్‌హోం, ఫిబ్రవరి 1: రష్యను సేనల పురోగమనాన్ని అరికట్టడానికి జర్మనులు ప్రతిక్రియలు సాగిస్తున్నారనీ, అయితే, ఈ ప్రతిక్రియలు బెర్లిన్‌కు పశ్చిమాన ఆచరణలోకి వస్తవో, లేక తూర్పుదిశనే వస్తవో చెప్పడానికి సాధ్యపడడం లేదనీ స్వీడిషుపత్రిక స్వెన్స్కా-డాగ్‌బ్లాడెట్ బెర్లిను విలేఖరి వ్రాస్తున్నాడు.

బెర్లిను శత్రువుట్టడిలో పడి లోపలి పోయిన నగరంగా మారిపోయిందని యుద్ధరంగంనుంచి ఒకే ఒకగంటలో బెర్లిను చేరవచ్చునని కూడా తెలుస్తున్నది. ఓడర్ నదివద్ద జర్మనులు రష్యనులను యెంతకాలం అరికట్టగలగన్నదే నగర లోపల అందరూ వేసుకున్న ప్రశ్న. యుద్ధం అచిరకాలంలోనే రాజధానిపై పడుతుంది

యుద్ధకార్యాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 1: పద్దెనిమిదో ఏడు దాటి 45 కి లోపు వయస్సున్న కార్మికులు యుద్ధ కర్మాగారాల్లో పనిచేయుచున్నారని ఇవాళ కాంగ్రెసు జరిగింది

కాలానికి రెక్కలు వచ్చినవి: రష్యన్లపని జోరుగాఉంది

గోబెల్స్ యుద్ధనమీక్ష

బర్లిను, ఫిబ్రవరి 1: రష్యనులు జోరుగా సాగివస్తున్నారు. కాలం ముంచుకోస్తోంది. విలయంకేసి మొగ్గటమూ, తగ్గటమూ అనే తటపటాయింపు చరిత్రగతిలో కన్పిస్తోంది. ఆఖరుగడియ సమీపిస్తున్నట్లుందని జర్మను ప్రచారమంత్రి గోబెల్స్ ఈ వారం రాస్తున్నాడు.

జర్మనీ ఓడితే యూరపుకే సర్వనాశనం-చావో బతుకో తేలాలి. జర్మను ప్రజలు జవాబుదారీ గ్రహించాలి. ఆత్మరక్షణ చేసికోగలరు. పెనుతుపానికి సముద్రాలు కల్లోలపడి జర్మనీ మేరువును ఢీకొంటున్నవి. కాని ఈకొండ ఏశత్రు పరాక్రమానికీ విరిగిపడదు.

చూచేవాళ్లకు ఎగతాళికాస్పదమైనదిగాని జర్మనీ ఏకాకిగా యుద్ధంచేయటం చరిత్రలో మహావీరత్వంగా అవుతుందన్నాడు గోబెల్స్.

మరణసుంకాలు

లండను, ఫిబ్రవరి 1: మరణసుంకాల బిల్లు ఆలోచన పరిపూర్తిచేయడానికే లార్డ్సుసభలో కమిటీకి వెళ్లింది

మిత్రసేనలు సీజ్‌ఫ్రీడ్ వద్దకు చేరకుండా జర్మన్ల ప్రతిఘటన

కోల్మార్ దగ్గర జర్మన్లగండి విస్తరించింది

పారిస్, ఫిబ్రవరి 1: మిత్రబలాలు రైన్ మాస్ నదిలోని కాపెల్ పెపిక్ దీవులను శత్రువులను పూర్తిగా తరిమేశాయి. దక్షిణాన మాస్ పూసు ఈశాన్యంగా ఉధృతమైన దండయాత్ర జరుపుతూ ఈమెర్ షీడ్, ఇమ్మెజ్ బ్రోమ్‌లను పట్టుకొన్నాయి. హాఫెన్‌కు ఈశాన్యాన ఉన్న అడివిలో 4 వేల గజాల ప్రదేశాన్ని గెలుచుకొని రోమెరాంకు తూర్పుగా ఒక వెయ్యి గజాలు ముందుకు తోసుకుపోయాయి.

కాల్బలాలు ఉడెన్‌బ్రీక్‌కు పడమరగా ఒకచోటా, బుల్లింగెన్‌కు వైబుతిన ఒకచోటా బెల్జియం - జర్మన్ సరిహద్దును దాటాయి.

సెయింట్‌విత్‌కు తూర్పునా, ఆగ్నేయానా సెట్జ్, షిలెర్‌బాష్, లోమర్ స్వీలర్ వశమైనాయి. దక్షిణంగా ఉన్న వైఫెపా సెన్ నుంచి శత్రువులను తరిమివేయడం జరిగింది. వోజ్జెస్ పర్వతాల దిగువనూ, ఉత్తర ఆల్సేస్‌లోనూ గస్తీచర్యలుమాత్రం జరిగాయి. స్ట్రాస్‌బోర్గుకు ఈశాన్యాన కొన్ని ప్రదేశాలు లోబడినాయి. దక్షిణాన నాలుగు మైళ్లు ముందుకు వెళ్లడం జరిగింది. కోల్మార్ శాలవకు దక్షిణాన వున్న స్థానరం విస్తృతంపింది. ఈ రంగంలో దక్షిణపుకొసను శత్రు ప్రతిఘటన తీవ్రంగా ఉంది.

అమెరికా ప్రథమసైన్యం జర్మనీకి ఒక మైలు మేర దూరబడింది. జర్మను కాల్బలాలు తీవ్ర ప్రతిఘటన జరుపుతున్నాయి.

సీజ్‌ఫ్రీడ్ వద్ద జర్మన్ల ప్రతిఘటన

జర్మనులు సీజ్‌ఫ్రీడ్‌ను వదలి వెనకడుగు వేసే సూచనలే మీ లేవు. ఈ పంక్తి ముందు భాగంలోని రెండు రక్షణ స్థానాలను మొదటి సైన్యం ఆక్రమించుకొంది. ఇక్కడ జర్మనులు ప్రబలంగా ప్రతిఘటిస్తున్నారు. ఈ పంక్తి అడ్డంగా లేని చోట్ల అమెరికనులు బాగా ముందుకు చొచ్చుకుపోయారు.

అమెరికా సప్తమసైన్య బలగాలు

బిన్వల్లికు తూర్పువిభాగాలలోని మోడర్ నదిమీదకి నిబ్బంభిస్తున్న అమెరికా సప్తమ సైన్య బలగాలు ఒక మైలు ముందుకు చొచ్చుకుపోయి ఉత్తరపు గట్టు మీది జర్మను రక్షణలకు పక్కగా స్థావరాన్ని ఏర్పరచుకొన్నాయి. మిత్రసేనలు ఇక్కడికి ఉత్తరాన ఉన్న ఓబరు హాఫెను గ్రామంలో చొరబడ్డాయి. జర్మనులు టాంకులను రంగంలోకి ఉరికించారు. పోరు జోరుగా జరుగుతోంది.

పసిఫిక్‌లో లూజాన్‌కు పశ్చిమంగా అమెరికన్ సేనల కొత్తముట్టడి

లూజాన్, ఫిబ్రవరి 1: జనరలు మెకార్థరు ప్రధాన కార్యాలయ ప్రకటన యీలా చెబుతున్నది:

బాటాంగారాన్ పశ్చిమ కోస్తాలో మణిలాకు దక్షిణాన అమెరికా బలాలు కొత్తగా దిగినవి. మిత్రబలాలు దిగినస్థలం పేరు నాసుగ్బు. ఈస్థలం కెవిటే నాకా స్థావరానికి వైరుతిగా 32 మైళ్లలో ఉంది. శత్రువు ఏమరుపాటున వుండగా యీ దండయాత్ర జరిగినందున శత్రువు ఏమీ చేయులేకపోయెను. ఎట్టి స్థాలులేకుండా మన బలాలు అక్కడి దిగినయి అమెరికా అష్టమసేన ఆరవసేన పణిలామీదికి కమ్ముకపోతున్నయి. మణిలా దక్షిణాన యిప్పుడు మనబలాలు కొత్తగా దిగిన కారణమున అక్కడికి దక్షిణంగానుండే జపాను సేనలకు ఉత్తరనగల సేనలతో సంబంధం తెగగొట్టినట్లయింది. దీనివల్ల దక్షిణ లూజాన్‌లోని శత్రుసేనల రక్షణలు పక్కవాటుగా ఉండిపోతవి.

అమెరికన్ 6వ సేన సైనికులు తామాక్ర మించుకొన్న కొలం పిక్ అనే స్థలం నుంచి పురోగమిస్తూ మణిలాకు 22 మైళ్లలో గల ఆంగిట్‌నది చేరుకున్నారు. కొత్తగా దిగిన అష్టమసేనబలాలు యిప్పటికే తూర్పుగా ముందుకు వెళ్తున్నాయి. శత్రు నిరోధం తక్కువగానే ఉంది.

బాటాన్ పెనిన్సులాపై నౌకా ముట్టడి

లండను, ఫిబ్రవరి 1: సుబిక్ ఆఖాతములో యిప్పుడొక బలమైన నౌకాదళము బాటాను పెనిన్సులా ఉత్తర భాగమును ముట్టడి చేస్తున్నదని ఆ వారకా దళంలో యుద్ధనౌకలు కూడా యున్నాయని టోకియో రేడియో చెల్లడించింది.

ఫార్మోసాపై విమానదాడి

వాషింగటను, ఫిబ్రవరి 1: జపాను వారి ఫార్మోసా అనే దీని మీద తిరిగి విమానదాడి జరిగిందని ప్రకటింపబడుచున్నది.

బీహారు కాంగ్రెస్ నాయకుల నిర్బంధం

కామన్సుసభలో ప్రశ్న

లండన్, ఫిబ్రవరి 1: ఈ మధ్య కాంగ్రెసువారిని ఎందరను ఎందుకు ఎరెస్టుచేసి నిర్బంధించింది చెప్పమని ప్రశ్నల వేళ సార్ సోరెన్సెన్ ప్రశ్నించగా స్వగ్రామాల్లో బీహారు కాంగ్రెసు ప్రముఖులు నిర్బంధించబడినారనే వార్తకి మించి ఏమీ తెలియదన్నాడు ఎమెరీ. వీరి ఇటీవలి చర్యలవల్ల 1942 లో లాగా యుద్ధకృషికి ఆంతరాయం కలుగకుండా బీహారు ప్రభుత్వం జాగ్రత్త పడినట్లు తోస్తోందని ఎమెరీ చెప్పాడు. వివరాలు త్వరలోనే లభించగలవన్నాడు.

లండన్, ఫిబ్రవరి 2: తూర్పురంగంలో జనవరి 12 లగాయతు 24 వరకు జర్మన్ నష్టాలు మొత్తం చచ్చినవారు ఖైదుపడ్డవారు కలుపుకొని 380 వేలమంది అని మాస్కో రేడియో ఇవాళ్ల తెలిపింది. ఇంకా లెక్కలు పూర్తికాలేదు.

గంటలపంచాంగం

తారణ సం॥ మాఘ బ॥ షష్ఠి
1945 సం॥ ఫిబ్రవరి 3 శనివారం
శ॥ ష రా 9-47 చి తె 4-15 వర్జ్యం ప 10-36 మొ 12-21 కు.

బ॥ సప్తమి ఫిబ్రవరి 4 ఆదివారం
శ॥ ష రా 11-38 స్వా తె 6-32 వర్జ్యం ప 10-20 మొ 12-5 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ మాఘ బ॥ షష్ఠి
శనివారము

వ్యవసాయ స్కీము

వ్యవసాయాభివృద్ధి కోసము మన రాష్ట్రములో వ్యవసాయ మేస్త్రీలనూ, కమతగాండ్లనూ నాలుగుమాసాలలో తయారుచేసే ప్రణాళికను ఒకదానిని ప్రభుత్వం వారు ప్రకటన చేశారు. ఈ పని నాలుగుమాసముల శిక్షణతో ఎట్లా సాధ్యమవుతుందనే సందేహం సహజంగా చాలామందికి కలిగింది.

ఈ స్కీమును గురించి వ్యవసాయశాఖా డైరెక్టరుగారు మా విలేఖరితో చెప్పిన మరికొన్ని వివరాలను నిన్న మా పత్రికలో ప్రకటించినాము. ఇప్పుడు డైరెక్టరుగారు చేసిన వివరణమువల్ల ప్రభుత్వమువారు చేసిన ప్రకటనను చూసినప్పుడు కలిగిన అపోహలు కొన్ని తొలగిపోయినవి.

ఈ నాల్గుమాసాల శిక్షణము పొందే యువకులు రైతుల అవసరాలను తెలుసుకొని అటు ఉద్యోగస్తులకు తెలియజెప్పడము ఇటు వ్యవసాయ ఉద్యోగస్తుల అభిప్రాయాలను రైతులకు తెలియజేయడమున్నూ చేస్తారు. అంతేకాదు, ఎరువులు మొదలయినవి రైతులకు అందజేయడము కూడా చేస్తారు. ఈ ప్రణాళిక బాగానే ఉంది.

ఫిర్కాకు ఇప్పుడు ఒక్క మేస్త్రీ ఉన్నాడు. ఇకముందు నల్గురు మేస్త్రీలను వేయదలచినాము అని డైరెక్టరుగారు చెప్పినారు. అటువంటి పక్షములో ప్రభుత్వ ప్రకటనను అనుసరించి తయారు అయ్యే 500 మంది మేస్త్రీలూ 2740 మంది కమతగాండ్లూ మొత్తము ఇరవైనాల్గు జిల్లాలకూ ఎంత కాలములో ఎట్లాసరిపోతారో తోచడము లేదు. లెక్క కుదరడము లేదు.

మొత్తము రాజధాని సంగతి ఎట్లా ఉన్నప్పటికీ పన్నెండు తెలుగుజిల్లాలలోనూ పదిహేడు వేల గ్రామాలు ఉన్నవి. ఈ గ్రామాలకు రాకపోకలకు అనువయిన రహదారులు లేవు. అందువల్ల కనీసము రెండుగ్రామాలకు ఒక కమతగాడు (fieldman) నాల్గు గ్రామాలకు ఒక మేస్త్రీ ఉంటే బాటాబాటీగా ప్రభుత్వము వారి స్కీముకు సరిపోతారు. ఈ లెక్కప్రకారము అయితే మన తెలుగుజిల్లాలకు మాత్రమే 4250 మంది మేస్త్రీలు కావలసిఉంటారు. 8500 మంది కమతగాండ్లు కావలసి ఉంటారు.

ఇంక ఏమాదిరిగా లెక్కవేసి చూసినా ప్రభుత్వమువారు నిర్ణయించిన సంఖ్య జిల్లాల మీద సర్దడానికి ఏ విధంగా నూ సరిపోదు. అయితే కాలక్రమేణా పదిసంవత్సరాలమీదనో పదిహేను సంవత్సరాలమీదనో ఈ ప్రణాళిక పూర్తి అవుతుందని గాని, లేక ఈ శిక్షణానికి ప్రస్తుతములో నిర్ణయించిన మొత్తము కన్నా డబ్బులేదని గాని ప్రభుత్వం వారు సమాధానము చెప్పవచ్చును. ఏమి చెప్పినా ఇప్పుడు ప్రభుత్వమువారు నిర్ణయించిన సంఖ్య మొత్తము ఇరవైనాల్గు జిల్లాలలో ఏ ఒక్కజిల్లాకో సరిపోతుంది. కాని రాష్ట్రానికి అంతటికీ సరిపోదు.

ఈ స్థితిగతులలో మొత్తము రాజధానిని అంతాఒక్కరిద్దాను నే సంకల్పముతో ఏ జిల్లాకూ మంది చాలని పద్ధతిని అవలంబించడము కన్నా ఈ పథకము ఎట్లా పనిచేస్తుందో చూడడానికి ముందుగా ఏ ఒక్కజిల్లాలో నయినా ప్రయోగించడము ఉచితము. అన్నిరకాల పయిరులూ సాగు అవుతూ వుండే జిల్లాలలోనే ఈ పథకాన్ని అమలుపెట్టడము మరింత యోగ్యము.

ఈ మాదిరిగా చేసేట్లయితే సంవత్సరములో తయారు అయిన వారు మూడు జిల్లాలకు సరిపోతారు. మళ్లీ సంవత్సరము తిరిగే సరికి ఒకజిల్లాలో ఈ పథకము ఎంతప్రయోజనకారి అయిందిన్నీ సులభముగా తెలుస్తుంది. ఈ విధముగా ప్రభుత్వమువారు చేసేట్లయితే ఈ శిక్షణము అసలు అనవసరమో అనవసరమో, అవసరము అయ్యేట్లయితే ఏ ఏ మార్పులు చేయవలెనో ఏఏమార్పులు చేయనక్కరలేదో అసలు అవసరము లేకపోయినట్లయితే ఏ కొత్త పథకము ఆలోచించవలెనో ఇంచుమించు మూడుసంవత్సరాలలో తేలిపోతుంది.

మనరాష్ట్రము ఇరవైనాల్గు జిల్లాలలోనూ అన్నిరకాల పయిరులూ ఏటికి ఏడాదీ సాగు అవుతూ ఉన్న జిల్లాలు మూడు. (1) విశాఖపట్నము (2) బళ్లారి (3) చిత్తూరు. ఈమూడుజిల్లాలలో ఏ ఒక్కజిల్లాకయినా మొదట తయారు అయ్యే 500 మంది మేస్త్రీలనూ, 2740 మంది కమతగాండ్లనూపెట్టి పనిసాగిస్తే వారివల్ల పరమప్రయోజనము ఉన్నదని లోకము గ్రహిస్తే ప్రభుత్వానికి ఈవిషయము రుజువు అయితే ఇతరజిల్లాలలో ఈ పథకాన్ని ప్రభుత్వమువారు అమలుపరచడానికి వీలూ అవుతుంది: మొదట ఖర్చుపెట్టినంతగా- అంటే స్టయిపెండులు లేకుండానే- యువకులను ఈ శిక్షణానికి పంపించడానికి రైతులున్నూ ఉత్సాహముతో సిద్ధముగా అవుతారు.

హైకమిషనరును పంపవద్దు

నేటాల్ ఇండియన్ కాంగ్రెసు హెచ్చరింపు

డర్బన్, ఫిబ్రవరి 1: కొత్త హైకమిషనరును పుత్తెంచరాదని నేటాల్ ఇండియన్ కాంగ్రెసువారు వైస్రాయికి కేబుల్ చేశారు. ఇలాటి టెలిగ్రాంనే ఎమెరీకి, గాంధీగారికి, భూలాభాయి దేశాయి గారికి పాత ఏజంట్లకు, భారత ప్రముఖులకు పంపారు.

పెగ్గింగ్ ఆక్టు రద్దుఅయి నివేశనం ఆస్తి శాసనాలు వగైరా రద్దయేవరకు కొత్త హైకమిషనరు దేశముఖ్ గారు దక్షిణాఫ్రికారావలదని నేటాల్ ఇండియన్ కాంగ్రెసువారు నిశ్చయించినట్లు టెలిగ్రాంలో తెలిపారు. నేటాలులోని బ్రిటిషువారిపేరబడు ఆందోళనవల్ల జారీఅయిన శాసనాలకు భారతీయులు భయపడుతున్నారు ఇవి రద్దుకాక అలాగే ఉండి హైకమిషనర్ వస్తే దక్షిణాఫ్రికా భారతీయుల స్వాభిమానం కాస్తాపోతుంది భారతజాతి గౌరవం నిలబెట్టటంకోసం దేశముఖ్ గారిని దక్షిణాఫ్రికా రానీయకుండా నేటాల్ కాంగ్రెసువారు భారత ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కాలక్షేపం

ఇల్లు కట్టినాడు పెళ్లిచేసినాడు అనే సామెత పాత సామెత అనుకుంటాం కాని, అది పాతకాలానికి, కొత్తకాలానికి కూడా వర్తిస్తుంది. ఈ కాలంలో పెళ్లి విషయంలో మాత్రం తలిదండ్రుల భారం చాలా వరకు తగ్గిపోతోంది. ఎందుచేతనంటే, బాగా యుక్తవయస్సు వచ్చినతర్వాతనే పెళ్లిళ్లు జరుగుతున్నాయి. కొంతకాలం అయేసరికి వివాహాలు స్వయంవరపద్ధతిని అవలంబించడమేకాకుండా శిష్టవివాహ పద్ధతికూడా అంతరించి రిజిస్టరు వివాహపద్ధతి ఎక్కువగా పరిపాటి కావచ్చు. ఇంకా ఇంకా సులభమార్గాలు ఎక్కువైతే, వివాహం చేసుకోవడం క్షణంలో అయిపోతుంది వివాహం ఎంత సులభమో విడాకులు కూడా అంత సుఖం అవుతుందేమో.

* * *

పెళ్లిచెయ్యడం అనేది పెద్ద కార్యభారంగా ఉండకుండా క్రమేణ సులభం కావచ్చు. కాని, ఇల్లుగట్టడం అనేది కార్యభారంగానే ఉంటుంది. అదికష్టాన్నిష్టతో కష్టపడి చేయవలసిన పెద్దపని ఈ నిర్మాణకార్యక్రమంతోనే జంతుజాలానికి సంసారమనేది ఏర్పడుతోంది.

* * *

"పక్షులకు గూళ్లున్నవి. నక్కలకు బొరియలున్నవి. కాని, మనుష్యకుమారుడు తలదాచుకొనుటకు తావులేదు." అని యేసుక్రీస్తు ఒక సందర్భంలో అన్నాడు. పక్షులు చాలాశ్రమపడి గూళ్లుకట్టుకుంటాయి. కాని, ఏ పక్షిగూడు ఆపక్షికే ఉంటుంది.

* * *

పక్షులు తమగూళ్లను యితరపక్షులకు అద్దెకు యివ్వవు. అద్దెలకు యివ్వాలని అవి గూళ్లుకట్టవు. కాని, ఒక్కప్రతీతిమాత్రం లోకంలోఉంది. కోయిల గూడుకట్టుకొనదనిన్నీ తనగుడ్లను కాకిగూట్లో పెట్టుతుందనిన్నీ, కోయిల గుడ్లను ఆడకాకి పొదిగి అవి పిల్లలై బయటకురాగానే తరిమివేస్తుందనిన్నీ అంటారు. ఇది ఒక కవిసమయం కావచ్చు. కాకీ, కోయిల విరోధానికి కల్పించినగాథ కావచ్చు. ఎక్కడైనా ఒకపర్యాయము అట్టిది జరిగియుండవచ్చు.

* * *

ఏమైనప్పటికీ కోయిలకు పరభృతమనే పేరు వచ్చింది. ఇకరుల గూటిలో శరణు జొచ్చి యితరులచే పెంచబడిన జీవి అదివరోక గూటిలో తలదాచుకొన్న కోయిలకు పక్షిలోకంలోనే మర్యాదలేదు.

* * *

మనుష్యులలో చాలామంది, తలెక్కకువస్తే, పరకటీరవాసులుగానే ఉన్నారు. చెన్నపురివంటి పురములందు అద్దెయిండ్లలో కాలక్షేపం చేసే పరభృత బృందం అత్యధికంగా ఉంది. జనాభా లెక్కలలో స్వగృహంకలవారైదగున్నారో, స్వగృహాలు లేకుండా అద్దెయిండ్లలోనే కాపురంచేసేవాళ్లు ఎందరున్నారో లెక్కచూస్తే తలదాచుకొనే ఇళ్ళులేని మానవసంఖ్య అమితంగా అత్యధికంగా ఉంటుంది. అందుకనే ఏసుక్రీస్తు మాట అని యుండవచ్చు.

* * *

మద్రాసునగరంలో అద్దెకున్నవారికి గాని, అద్దెలకుండ దలంచినవారికి గాని, అద్దె విషయంలో గాని తదితర సౌకర్యముల విషయంలో గాని ఇళ్లభామందులు ఆదరణాభిమానం చూపించడం లేదని ఇటీవల అధికారులు తీర్మానించి యీ యుద్ధకాలంలో వర్తించేటందుకు కొన్ని నిబంధనలు చేశారు.

* * *

ఈ వారంలో జారీచేసిన కొత్త ఉత్తరువు ఏమిటంటే ఇల్లుగాని యింటిలోని భాగంగాని ఖాళీయైన 24 గం॥లో కంట్రోలుకు ఖాళీగా ఉందని తెలియజేయాలి: ఖాళీయైన భాగాన్నిగాని ఇల్లునుగాని అధికారులు ఎవరికి అద్దెకివ్వమని నిర్ణయిస్తే వారికి యివ్వాలి.

* * *

ఎవరితో కాపురం చెయ్యమంటే వారితో కాపురం చెయ్యాలి, "తగినవరుడు కాడే వీడు" అని త్రోసివేయడానికి అద్దెవానికి సాధ్యమేమోగాని, యింటివానికి సాధ్యం కాదంటున్నారు. ఇట్లా అధికారులు నిర్బంధిస్తే బలాత్కార దాంపత్యం లాగున అద్దెవాళ్లు ఇంటివాళ్లు ప్రతిరోజూ, కుళాయినీళ్లదగ్గరగాని, కుర్రవాళ్ల కొంటి పనుల విషయంలోగాని, అమ్మలక్కల ఆచారవ్యవహారములలోగాని తగవులాడుతూ ఉంటారు.

ఈ విషయం అధికారులు గమనించి ఉభయుల జాతికాలు సరిమాచి పొత్తు కలిపినే పరస్పర సంబంధం ఖాయంచేసుకొని కాపురముండేవానికి కల్పించాలి. లేనియెడల, యీ యుద్ధకాలపు ఉత్తరువువల్ల యింటింట యుద్ధాలు జరుగవలసివస్తుంది. వారికీ వీరికీ "కాకి కోకిల వందమామె" నన్నట్లవుతుంది.

కేంద్రశాసన సభా కార్యక్రమం

కొత్త చట్టాలు

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 1: ఈ సారి శాసనసభా సమావేశంలో పన్నెండు బిల్లులైనా కొత్తవి చర్చిస్తారు. మొదటిరోజునే రెండు బిల్లులు ప్రతిపాదిస్తారు. ఎవిమిటో తాళికున అంచుమానా అంటే, బడ్జెటు సమావేశం జరగనున్నది. ఈ సారి చర్చించే వాటిలో మరణశాసనాలబిల్లు, ఆదాయాలపన్నుబిల్లు ముఖ్యమైనవి. వీటివల్ల యుద్ధానంతరం పరిశ్రమల అభివృద్ధికి వనర్లుంటవి. కేంద్ర ఉపచారణా (సన్సరు) సమితి, కేంద్ర సూసెగిరజు సంఘము పెట్టడానికని రెండు బిల్లు లున్నవి.

వీటిని సెలెక్టుకమిటీలు పరిశీలించి నివేదిక నిస్తారు. ఆరు సవరణచట్టాలున్నవి. ఇవికాక మామూలు సవరింపు బిల్లు లున్నవి. ఇవన్నీకాక ఆర్థికచట్టం సాలుసరి అంచుమానా ఉండనే ఉన్నది. ఆరుబిల్లులు ఇంకా శాసనసభవారి ఆలోచనలో ఉన్నవి. వీటిలో హిందూకోడ్ రెండోభాగాన్ని గురించి తీర్మానం ఉంటుంది. బియ్యంకమిటీబిల్లును, బ్యాంకింగు బిల్లును సెలెక్టు కమిటీలకు ప్రత్యేకిస్తారు. ఫాక్టరీస్ బిల్లును, ఫీరూబిల్లును మంజూరు చేయవచ్చును.

విశాఖపట్నంజిల్లా సంగతులు

ఢిల్లీ, ఫిబ్రవరి 2: ఉత్తర విశాఖపట్టణం జిల్లాలో భారత ప్రభుత్వంవారు పరిగ్రహ ప్రవర్తి:చని సంగతిన్నీ, ధాన్యాకిలోటు బట్టి విశాఖపట్నంజిల్లాలో మద్రాసు ప్రభుత్వంవారి ధాన్యసేకరణ పరిశీలన విధానాన్ని చర్చించడానికిన్నీ కె. యస్. గుప్తగారు (కాంగ్రెసు) కేంద్ర శాసనసభ వాయిదా తీర్మానాలు పంపారు.

ఉన్ని దిగుమతి

స్టాండర్డ్ క్లాత్ గిరాకీ లేదు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 1: భారతదేశం ఉన్నిమరలకి సరిపడినంత ఉన్ని దేశంలో దొరకనందున ప్రభుత్వంవారు 1946 వరకు ఆస్ట్రేలియా ఉన్ని కొనడానికి ఒప్పుకున్నారని తెలుస్తున్నది. నాణ్యపు రకం బట్ట 250 లక్షల గజాలు దేశంలో తయారుచేయించడానికని నాణ్యపు నూలు దిగుమతిచేస్తారు

స్టాండర్డు క్లాత్ స్కీము ఉడిగిపోతుందనుకుంటున్నారు. ఎక్కడా గిరాకీలేదు. 5000 లక్షల గజాలబట్ట ఇపుడు 1000 లక్షల గజాల్లోకి వచ్చింది. చాలా కాస్ట్రాలు అమరటం మానేసినవి. స్టాండర్డు క్లాత్ తయారీ మానేయమని ఈముఖ్య టెక్స్‌టైల్ బోర్డువారు శిఫారసు చేశారట. ఈ స్కీము దానంతట అదే నేలంటుకుపోవటం మంచిదని ప్రభుత్వం తలుస్తోంది.

వస్త్ర ఎగుమతి కోటాలు ఇవ్వమని సిక్కిం, టిబెట్ ప్రభుత్వాలు అడుగుతున్నవి. భారత ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

దిగుమతుల చెరువు

ఢిల్లీ, ఫిబ్రవరి 1: దిగుమతులవల్ల స్వదేశ పరిశ్రమలకు దెబ్బతగులుతున్నదనే ఆక్షేపణలు తర్కించడానికి గాను వాణిజ్య పరిశ్రమల శాఖలవారూ భారతీయ పరిశ్రమలవారూ ఇక్కడ 12 తేదీన సమావేశమవుతారు.

ఇయాం ప్రతినిధులు

ప్రభుత్వం పేచీ

ఏథెన్సు, ఫిబ్రవరి 1: ఇయాం రాయబారులో సిరిమొకాస్ అనేవాడు గ్రీకు కమ్యూనిస్టుపక్షానికి చెందినవాడు కాడని ప్రభుత్వం ఆక్షేపించినందున ఇవాళ ప్రారంభం కావలసిన ఇయాం-ప్రభుత్వ సంబంధాలు మొదలుకాలేదు. ఇయాంవారి ప్రతినిధుల సంగతి తేల్చడానికని రోజల్లా యత్నించినారు. రేపటికి రాజీ కుదరవచ్చు. ఆటొకరు ఇటొకరు మాత్రం ఉండేట్లు చివరకు ఖాయపరచవచ్చును.

బల్గేరియా ద్రోహులకు ఉరి

లండను, ఫిబ్రవరి 1: మాస్కోరు బల్గేరియన్ రాజ్యప్రతినిధులకు ఒకపాతికమంత్రికి మరణదండన విధించారని పోలిమో రేడియోలో విన్నట్లుగా పారిస్ రేడియో తెలిపింది. బల్గేరియా ప్రజల ఉద్యమాన్ని అణచి జర్మనీకి మంచి చేశారని వీరిపై నేరం మోపారు. ఈసందర్భంలో ముద్దాయిలుగా ఉన్నవారందరికి ఇద్దరు మినహాగా ఉరిశిక్ష విధించారని ఫ్రెంచి న్యూస్ ఎజెన్సీ చెబుతోంది.

జర్మనీపై పరతులు

నాయకత్రయ సమావేశాన్ని గురించి ఊహలు

జర్మను వ్యాఖ్యానం

లండన్, ఫిబ్రవరి 1: స్టాలిన్ చర్చిల్ రూజ్వెల్టుల సమావేశంలో బేషరతుగా జర్మనీ వాదాక్రాంతం కావాలన్నమాట కొంతవరకు మారుతుందని హిట్లరునూ, నేషనల్ సోషలిజమును నాశనం చేయడమే మిత్రమహారాజ్యాలకు కర్తవ్యమని మాతుందని జర్మను రేడియోలో విదేశాంగాధికారి మాటగా చెప్పారు 1918లో విల్సన్ చేసినట్లు ఈ ముగ్గురున్నూ ప్రకటిస్తారనిఈ మాటగా తెలిపారు. అంటే పారియుద్ధంలో చిరరక్తి కెయిజరు, మిలిటరిజమూ నాశనంకావాలన్నట్లే ఇపుడు హిట్లరూ నేషనల్ సోషలిజమూ నాశనం కావాలంటారు. ఇలాటి మాటలకు లోబడకుండా జర్మనులు నేషనల్ సోషలిస్టు పార్టీకల్ల తయారైనారు.

డ్రూపియర్సన్ ఆరోపణ కట్టుకథ

వాషింగ్టన్, ఫిబ్రవరి 1: పలోనికాలోని బ్రిటిషు పటాలాలను, భారతీయ పటాలాలను ఎలాస్ దళాలపై పేల్చమన్న స్వదేశ నిరాకరించి ఎలాస్‌వారితో జేరిపోయారని డ్రూపియర్సన్ చెప్పిన ఆరోపణ కేవలం కట్టుకథ అని ఇక్కడి బ్రిటిషు సమాచార్థశాఖవారు సాధికారంగా ప్రకటిస్తున్నారు. కొల్చుమని ఉత్తర్వు ఆపటాలాలకు జారీకాలేదు. జారీఅయిన ఉత్తర్వును భారతీయ పటాలాలుగాని బ్రిటిషు పటాలాలుగాని నిరాకరించలేదని ప్రకటిస్తున్నారు. డ్రూపియర్సన్ ఆరోపణ జనవరి 24 న ప్రచురణ అయింది.

చైనాలో శత్రుప్యూహం

అమెరికాసేన నా అభిప్రాయం

చుంకింగ్, ఫిబ్రవరి 1: చైనాలో అమెరికా సర్వసేనాని లె॥ జ॥ అల్బర్టు వేడిమేర్ గారు యీలా ప్రకటిస్తున్నారు: క్యాంటన్, హాంకో రైల్వే తూర్పుగా గల అమెరికా విమానాశ్రయాలను కొన్నింటిని జపానువారు తమ దక్షిణ చైనా విజృంభణలో శీఘ్రశాలంలో ఆక్రమించుట కటస్థించవచ్చు. ఆ ప్రాంతంలో బలమైన రక్షణలు లేకపోవడంవల్ల శత్రువుకు ఈకార్యం సుసాధ్యంకావచ్చు. అయితే యీ విమానస్థావరాలు శత్రు అధీనంలో లేకపోవటంచేతనే చైనాలోనుంచి మిత్రవిమానాలు ఫిలిప్పీన్సు యుద్ధచర్యలకు సహాయపడుటకు వీలైంది. చైనా కోస్తాలో మిత్రబలాలు దిగుతామేమోనని జపానువారు కోస్తా రక్షణలను బలపరుస్తున్నారు. అట్టి మిత్ర దండయాత్రకు చైనాలో యీ వైపు గల మిత్రబలాల సహాయ్యంకూడా యుండగలదు.

(రాయిటరు.)

సింగపూరుపై దాడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: అమెరికా విమానాలు యీనాళ భారతదేశంనుంచి బయల్దేరి సింగపూరు ప్రాంతంలోని లక్ష్యాలను పగటిపూట బాంబుచేశాయి. ఇది మూడో పర్యాయం దాడి.

ఇతరవిమానాలు టోకియోకు 750 మైళ్లు దక్షిణాన గల ఇవోజిమాను అనే జపాను స్థావరాన్ని తిగి బాంబుచేశాయి. పసిఫిక్ పంచమజార్జి దాకు పైకి బాంబులు

సింగపూరు మీదికి దాడిచెల్లిన విమానాలలో ఒకదానినుంచి అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి ఆలెక్ హంఫ్రెస్ గారు సింగపూరు నౌకాస్థావరందాడిని యీలా వర్ణిస్తున్నారు. సింగపూరు నగరం యిపుడే మా కుడివైపున అదృశ్యమౌతూ ఉంది. ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో అతిపెద్దదైన సింగపూరు నౌకాస్థావరం మీద అమెరికా విమానాల మొదటిజట్టు యిపుడే దాడి ముగించినది. రెండోదాడి జరపుటకు వెళ్లుచున్న విమానాల జట్టులో నొకదానియందు నేను ప్రయాణం చేస్తున్నాను.

యుద్ధానికి పూర్వం ఇంగ్లాండునుండి సింగపూరుకు తేబడిన పంచమజార్జి పేరుగల నీటిపై తేలే డాకును జపానువారు సింగపూరు నౌకాస్థావరం పట్టుకోకముందు బ్రిటిషువారే ముంచివేశారు. కాని జపానువారు దానిని తిగి లేపదీశారు. అమెరికా గాలికోట విమానాలు యిపుడు ఆడాకునే ముఖ్యలక్ష్యంగా చేసుకొని తీవ్రంగా దాడిగావించినవి ఈదాడులు రాత్రి 9 గంటలపుడు జరిగినవి. (రాయిటరు)

అమెరికన్ నావల ముంపు

వాషింగటను, ఫిబ్రవరి 1: రెండు మందుగనులు తుడిచేనావలు ఒక టాంకులు దింపేనావ ఫిలిప్పీన్సు ప్రాంతంలో శత్రుచర్యవల్ల మునిగినవని అధికార ప్రకటన తెలుపుతోంది. (రాయిటరు)

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షపదవి

మార్చి 24 న కొత్త ఎన్నికలు

గుంటూరు, ఫిబ్రవరి 2: ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగారు ఇట్లా వ్రాస్తున్నారు:

సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి ఉపాధ్యక్ష పదవికాలం లేపు మే 20-వ తేదీతో ముగుస్తుంది. మార్చి 24-న జరిగే సెనేట్ సభలో కొత్త ఉపాధ్యక్షునిఎన్నిక జరుగుతుంది. నామినేషన్ పేపర్లు రిజిష్టరు పోస్టుద్వారాగానీ, వ్యక్తిద్వారాగానీ రిజిస్ట్రారుగారికి మార్చి 20 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలలోగా అందాలి. మార్చి 24 న అకెడమిక్ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది.

మద్రాస్ మెడికల్ కౌన్సిల్‌కు సెనేటుసభ్యుని ఎన్నిక

ఒక అభ్యర్థి తాలూకు నామినేషన్ చెల్లుతుందా, చెల్లదా అన్న ఆలోచన వచ్చినకారణాన ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటుతరఫున మద్రాస్ మెడికల్ కౌన్సిలుకు సభ్యుణ్ణి ఎన్నుకోవడం వాయిదాపడింది. బళ్లారిలో ఈ విషయంలో ఎన్నిక అవసరమని నిశ్చయం జరిగేటట్లయితే, ఓటింగ్ పత్రాలను జారీచేసే తేదీని తర్వాత తెలియపర్చడమవుతుంది.

రెడ్డిగారి బొంబయి ప్రయాణం

మద్రాస్, ఫిబ్రవరి 2: సర్ రామలింగారెడ్డిగారు రేపు (శనివారం) బొంబాయి వెళుతున్నారు. అక్కడ 3, 4 రోజులుండి, లోనావ్లా వెళుతారు. 14-వ తేదీన గుంటూరు చేరుతారు.

ఇళ్లకంట్రోలు ఆర్డరు

పనిలేనివారు పట్నం వదిలేందుకు

చెన్నపురి, ఫిబ్రవరి 2: ఇప్పుడు మద్రాసులో పనిలేనివారంతా వస్తున్నారనీ, ఉన్నారనీ, వల్లమాలిన అవసరమైన ఉద్యోగులకు ఇబ్బంది కలుగుతోందనీ, అందువల్ల ఈ ఇళ్ల కంట్రోలు ఆర్డరు అమలు పరిస్తే ఎద్దడి తగ్గవచ్చునని మద్రాసు కలెక్టరు ఊహించి ఈ ఆర్డరు జారీ చేయించాడని అధికారవర్గాలవారు చెబుతున్నారు. ఈ ఆర్డరు ఎట్లా పని చేసేది వివరాలు ఆలోచిస్తున్నారట.

తీర్థప్రసాదాలకు బియ్యర్గతగాదా

హైకోర్టువారి ఉత్తర్వు

చెన్నపురి, ఫిబ్రవరి 1: "భగవంతునే ప్రధానంగా పెట్టుకున్న భక్తులంతా గూడా గౌరవాలకోసం పాకులాడరు. అవన్నీ అడగకుండానే వాళ్ల యోగ్యతలను బట్టి వస్తాయి వాటికోసం న్యాయస్థానాలకు యెక్కడైతే యెక్కుతారో, ఆధ్యాత్మిక శక్తివల్ల ఆయా గౌరవాదరాలు అందుకొనవలసినవాడు మామూలు లిటిగెంట్లుగా నీచస్థితికి యెప్పుడైతే పతనమయ్యారో అందులో ఉండే విశేషం, అందం, చందం అప్పుడే పోయింది తాము చేసే విధులకు ఆదరాన్ని ప్రతిఫలంగా పెట్టుకొని, భగవత్సేవ సాగిస్తే అంతవరకూ బహుశా పద్ధతికి దిగారన్నమాటే. మన మంత్రాలలోనూ, గుళ్లలోనూ ఈ గుణం చాలా నివసించదగినది. కాని అది నిలచిపోయింది. ఇల్లాంటివాటిని సంస్కరించటం చాలాకష్టమే. మతతగాదాల్లోనే మరీ వ్యక్తిగతద్వేషాలు, అక్కసులూ, కట్టుకతలూ పోవుటం చూస్తున్నాము. ఆహాన్నిపైకి రానిచ్చి, శత్రువుకు అవమానం జరగటమే ప్రధానంగా ఎంచుతున్నారు. అని న్యా॥ చంద్రశేఖర అయ్యరుగారు అధీన తిరుఆళ్వార్ దేవాలయ తగాదా సందర్భములో వచ్చిన అప్పీలును పిటిషనరుకు అవకాశం ఇవ్వకుండా కొట్టివేయ్యటం తగదంటూ, క్రింది కోర్టుకు విచారణకు మళ్లీ పంపించారు.

ఆళ్వారు తిరునగరి జియ్యరు, ఇతర జియ్యరు లెవరికీ తీర్థప్రసాదాలు ముందు పుచ్చుకొనే అధికారం లేకుండా చెయ్యవలసిందని తిరునల్వేలి జిల్లా మునసబు కోర్టులో దావాతేగా ఇది సివిల్ కోర్టులో తేలవలసిన సంశయగాదని కొట్టేశారు. జిల్లా మునసబు ఉత్తర్వును రద్దుచేస్తూ, క్రింది కోర్టుకు కేసును మళ్లీ పంపించారు. దానిపై హైకోర్టుకు వచ్చిన దావాఖాస్తులో పై విధంగా న్యాయమూర్తి తీర్పు నిచ్చారు.

రైల్వేకంపెనీపైనష్టపరిహారదావా

చెన్నపురి, ఫిబ్రవరి 1: 27 బస్తాలు గుడ్సు బండిలో వానకురిసి పాడు అయిపోయినందుకు ద॥ ఇ. రైల్వేపై నష్టపరిహారానికి ఒక వర్తకుడు తెచ్చిన దావాకు న్యా॥ బయ్యన్నగారు డిక్రీ ఇచ్చారు.

దెందులూరు డోరేగింపు కేసు

కమ్యునిస్టుల అప్పీలులో తీర్పు

చెన్నపురి, ఫిబ్రవరి 2: దెందులూరు డోరేగింపు కేసులో మద్రాసు హైకోర్టువారు ఇవాళ తీర్పు చెప్పారు.

అక్టోబరు 29, నవంబరు 1 వ తేదీల మధ్య దెందులూరులో వివేకానంద లైబ్రరీ వార్షికోత్సవం జరిగింది. 1 వ తేదీ సాయంత్రం, కేసులో 5 వ ముద్దాయి అయిన గారపాటి యుంగంధర్ నాయకుడుగా కంభంపాటి సత్యనారాయణ (6 వ ము), వెలమాటి సుబ్బారావు (1 వ ము), మోటపర్తి సీతారామాంజనేయులు (2 వ ము), మోటపర్తి కోనేటిరావు (3 వ ము) దేవినేని మాధవరావు (4 వ ము), పీరంతాకలిసి, "శాసనోల్లంఘన నాయకుడైన" గాంధీమహాత్ముని పటమును చేబూని, జిల్లా మేజస్ట్రేటు ఉత్తర్వును ఉల్లంఘించి, ఊరేగింపుజరిపి బ్రిటిషు ప్రభుత్వం పట్ల ప్రజలకు మనస్సువిరిగే ఉపన్యాసాలు చేశారని ప్రాసెక్యూషను వారు కేసు పెట్టగా ఏలూరు సబ్ మేజస్ట్రేటు రెండవ ముద్దాయిని వదిలేసి మిగతా 5 గురిని నేరస్థులుగా ఎంచి ఆరేసిమాసాల చొప్పున శిక్ష విధించాడు. దానిపై ముద్దాయిలు అప్పీలు చెయ్యగా ఏలూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు క్రి॥ ప్రో॥ కోడ్డు 62 (1) సెక్షనుక్రింద రూ॥ 500/- బాండు కోరుతూ మరి రెండు అట్టి మొత్తాలే సెక్యూరిటీ తీసుకొని ముద్దాయిలను వదిలిపెట్టారు. ముద్దాయిలు కాంగ్రెసుతోగాని, దాని చర్యలతోగాని ఎట్టి సంబంధమూ లేదని వ్యవహరించి పూర్వకముగా చెప్పుకున్నారని, అనేక విధాల యుద్ధయత్నాలకు తోడ్పడుతున్నామనీ, ఇకముందు గూడా తోడ్పడతామనీ చెప్పారనీ, ప్రాసెక్యూషనువారు గూడా దీన్ని కాదనలేదనీ సబ్ డివిజనల్ మేజస్ట్రేటు తీర్పులో వ్రాసినారు. ఏడాది సత్ప్రవర్తనకు పూచీ అడిగారు.

దానిపైనా 5, 6 ముద్దాయిలు హైకోర్టుకు రివిజను దరఖాస్తు వేశారు. 562 సెక్షను క్రింద వదలరాదని పబ్లిక్ ప్రాసిక్యూటరు 6 వ ముద్దాయి ఒక్కరిపైనా హైకోర్టులో దరఖాస్తు వేశారు. న్యా॥ హాపెల్‌గారు ముద్దాయి లిద్దరూ నేరం చెయ్యలేదని వదిలేశారు.

శ్రీ పింజమూరి రంగాచార్లుగారు పిటిషనర్ల తరఫున వాదించారు.

సార్జెంటు ప్రణాళిక

ఇప్పట్లో అమలు జరగదని ఎమెరీ ప్రకటన

లండను, ఫిబ్రవరి 1: భారతదేశ విద్యాభివృద్ధిని గురించి, ముఖ్యంగా సార్జంటు ప్రణాళికనుగురించి ఏమిజరిగిందీ చెప్పమని సారోస్నెక్ ప్రశ్నించాడు. వంకా ఆలోచిస్తున్నారని ఎమెరీ చెప్పగా ఈ విషయం ముఖ్యంకనుక నివేదికవంటిది యెప్పటి కందుతుందని సారోస్నెక్ అడిగాడు. ఎన్నో సంవత్సరాల పర్యంతం జరగవలసిన పునర్నిర్మాణ కార్యక్రమంలో ఈ విద్యాభ్యాస విషయం ఒకటి. త్వరలోనేఇది తేలుతుందనిపించదని ఎమెరీ చెప్పాడు. రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి భారతప్రభుత్వం నిర్ణయించదగిన విషయమని ఎమెరీ తెలిపాడు.

లాలా దేశబంధుగుప్త అస్వస్థత

లాహోరు, ఫిబ్రవరి 1: మేయో ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న డిటెన్యూ లాలా దేశబంధుగు

విద్యార్థులు నూలు వడకాలి

మహాత్ముని సలహాలు

వార్ధాగంజ్, జనవరి 31 : విద్యార్థుల విషయంలో జరగవలసిన ప్రయోగమును విద్యార్థులు చేయవలసిన దేశసేవను గురించి వీరోరు రాష్ట్ర మాజీ ఖజానా శాఖా మంత్రియగు అనుగ్రహనారాయణ సింహగారు సూచించిన యీ క్రింది పద్ధతులను గాంధిమహాత్ముడు ఆమోదించాడు.

కాంగ్రెసు ప్రచారకులందరూ విద్యార్థి సంఘసేవకులును కలసి మెలసి యీ పని సాగించాలి విద్యార్థులు కాలేజీ అధికారుల క్రమశిక్షణ నిబంధనలకు లోబడి వ్యవహరిస్తూ ఉండవలాలి. కనుక, వారి జాతీయోద్యమము కొన్ని హద్దు మేరలలో ఉండాలి. ప్రతి కాలేజీలోను లేదా ప్రతిపట్టణంలోను ఏదో ఒక పీలైన చోట విద్యార్థుల సంఘం ప్రతి వారం సమావేశమవుతూ ఉండాలి అనేక విషయాలు వారు కలిసి చర్చించవచ్చు. వారి కాలేజీ ప్రొఫెసర్లుగాని, బయటి వారుగాని అదివరకే నిర్ణయింపబడిన కొన్ని విషయముల గూర్చి ఉపన్యాసములు నీయవచ్చు.

దేశసేవ చేయవలెనే పట్టుదల ఉత్సాహంగల విద్యార్థులెవరైనా ఉంటే, అట్టి విద్యార్థులు చుట్టుప్రక్క ప్రాంతాలకు వెళ్లి అచటిపామర జనాన్ని, రోజు కొకగంట వినియోగించి చదువు నేర్పుతూ ఉండవచ్చు. నాకు హరిజనులుండే ప్రాంతాలకు కూడా వెళ్లి వారి యిళ్లు వాకిళ్లు శుభ్రంచేయవచ్చు. కల్లు సారాయి త్రాగరాదనిన్నీ పరిశుభ్రంగా ఉండవలెననిన్నీ వాళ్లకు బోధించవచ్చు.

ప్రతిమాసము 9 తేదీని సభ జరిపి ప్రముఖులైనవారిచేత ఉపన్యాసాలు యిప్పించవచ్చు.

జాతీయనాయకుల ఫోటోలను, జాతీయోద్యమమును గూర్చిన గ్రంథాలను త్రివర్ణజాతీయపతాకములను అమ్మవచ్చు.

3 నెలల కొకసారి ఈ విద్యార్థి సంఘములు సమావేశమై తాము చేసిన కృషిని పరిశీలించి ముందు చేయవలసిన పనిని విమర్శించి నిర్ణయించవచ్చు

కొన్ని నెలలకాలము కాలేజీలకు సెలవులు వచ్చేపూర్వం, ఆ సెలవులలో విద్యార్థులు చేయదగిన ప్రత్యేక కార్యక్రమమును నిర్ణయించవచ్చు. ఇటువంటి దేశసేవ చేయదలచుకొన్న విద్యార్థి సేవకులు అహింసా ధర్మ సిద్ధాంతములో పూర్తిగా నమ్మకం కలిగి యుండాలి. వారు ప్రతి విషయం విధిగా కొంత నూలు వడకవలెను. తమకు కావలసిన వస్త్ర సామగ్రులను కొనుక్కొనునప్పుడు తాముండే ప్రాంతంలో ఉత్పత్తిఅయ్యే వస్తువులనే కొనుక్కోవాలి. గృహపరిశ్రమలను ఆదరిస్తూ ఉండాలి

మహిళాశ్రమ పునర్నిర్మాణము

వార్ధాగంజ్, జనవరి 30 : మహిళాశ్రమము పునర్నిర్మింపబడుచున్నదనియు, జానుమాసమునుండియు ఆశ్రమ కార్యకలాపములో గొప్పమార్పులు జరుగుననియు తెలియుచున్నది. ఈ సంస్థ పునర్నిర్మాణము విషయమై గాంధిమహాత్ము డత్యంత శ్రద్ధవహించు చున్నాడు. యు. ప్రె.

సహజసిద్ధమైన సుఖవిరేచనకారి

కేవలము కాయగూరలచే తయారుచేయబడుటవలన సుఖవిరేచనమును గావించు సామాన్య ఔషధములకంటె ఉత్తమమైనది. లిక్సెన్ మలశుద్ధకమును పోగొట్టుటయేగాక అందువలన కలిగే జబ్బులను నివారించును. మనస్సు క్రుంగుట, అలసటచెందుట, నిద్రలేకపోవుట, పిత్తము, తలనొప్పి, అజీర్తి, ఆకలి మందగించుట మున్నగునవి మలబద్ధకమువలన కలుగుచున్నవి.

లిక్సెన్ రెండువిధములుగా తయారుచేయబడినది. లిక్సెన్ యెలెక్సిర్—ద్రవరూపము—మరియు లిక్సెన్ లాజెన్జెస్.

మీకు కావలసినదానిని తీసికొనుడు.

LIXEN

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు చేయబడినది.)

ఫ్లయిన్ బిల్డింగ్స్, కలకత్తా.



1-137

చీట్లపేకలు గ్లేజ్‌కార్డు గ్రోసు రు. 48/-
సుపీరియర్ ఆర్టు కార్డు రు 84
వివరములకు :
Dnyan Sagar Litho Press, Bombay 4.

"పుష్టికరమైన ఆహారం అధికంగా లభ్యం కావాలి"

భారత ఆహార మహాసభవారి సిఫార్సులు

"ఎరువులు, విత్తనాలు కంట్రోల్‌ధరలకే దొరకాలి"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 : అఖిల భారత ఆహారవిషయక మహాసభవారు ఇవ్వాళ ముఖ్యాహారాల అధికోత్పత్తికి, వైద్యుల సరసమైనధరలు వచ్చేలా చేసేందుకూ, రేషనింగు విషయంలోనూ కొన్ని సిఫార్సులు చేశారు.

రేషనింగు విషయంలో 'బిడ్డ' అంటే పుట్టిన తేదీ లగాయతు 8 సంవత్సరాల వరకూ అని నిర్వచించాలన్నారు.

పుష్టికర ఆహారం విషయంలో అన్ని ప్రభుత్వాలవారూ ఆయా ప్రాంతాల ఆహార విధానాలను పరిశీలించి, లోట్లు కనుక్కొని, వాటిని సవరించడం ఎట్లాగో తెలుసుకోవడం అవసరమన్నారు. ఏయే పదార్థాలు తీసికొంటే ఆహారం పుష్టిగా ఉంటుందో బాగా ప్రచారం చేయాలనీ, అలవాటులేని పదార్థాలను తయారుచేసుకొనే పద్ధతులను ప్రదర్శించాలనీ కూడా సూచించారు. కేంద్ర, రాష్ట్రీయ ఆహారోద్యోగులు ఈ సందర్భంలో ఆహార విషయాలలో నిపుణులైనవారి సలహాను పొందాలనీ, చాలామంది పాటకపు జనాన్ని తమ పనులకు నియోగించుకొనేవారు లేనివద్ద పనిచేసేవారికి ఆహారం సప్లయి చేసేందుకు కాంటీన్లు నడిపేటట్లు ప్రభుత్వం ప్రోత్సహించాలనీ కూడా సూచించారు.

ఆహార అధికోత్పత్తి ప్రచారం బాగా సాగించాలి

మినులు తనులు భేదంలేకుండా అన్ని ప్రాంతాలలోనూ ఆహార అధికోత్పత్తి ప్రచారం ద్విగుణీకృతంగా సాగించాలనీ, రైతులకు నష్టంలేకుండా ప్రజలకు సరసమైన ధరలకు లభించేవిధాన మార్కెటింగు సౌకర్యాలు కలిగించాలనీ, దీనికొరకు తగినన్ని కొనుగోలు స్థానాలను ఏర్పాటు చేయాలనీ తీర్మానాలు చేశారు.

కూరగాయలు, పళ్ళూ, పాలూ, గుడ్లూ, చేపలూ మొదలైన ముఖ్యావహారాలు బాగా లభించేలా చేయడానికి ఈ దిసువ సూచనలుచేస్తూ తీర్మానించారు: పాఠశాలల్లోని తోటలలోనూ, గ్రామాలలోనూ కూరగాయలు పండించాలి. పాలు సమృద్ధిగా దొరికేలాగున చేయడానికి ప్రత్యేకం ఉద్యోగులను నియమించాలి పశువుల కవసరమగు గ్రాసాన్ని సరఫరా చేయడం, ప్రత్యేక వ్యక్తులచే డెయిరీ ఫారమ్‌లను స్థాపింపచేయడం, వాటి కవసరమగు భూవసతులనూ, పెట్టుబడులనూ ఇస్తూండడం, పశువును ఒకచోటికంటె ఇంకొకచోటకు కోటాలువారీగా పంపే ఏర్పాట్లుచేయడం. పశుల పెంపకానికీ, చేపలు పట్టడానికీ అవసరమైన సహాయాలనూ, సదుపాయాలనూ చేయడం ఈ ఉద్యోగుల కర్తవ్యంగా వుండాలి.

ఆహారేతరపదార్థాల స్థానే వేరుశనగ ఉత్పత్తి కావాలి

ఆహారేతర పదార్థాలకు బదులుగా ఏ లున్నచోట్ల వేరుశనగ ఉత్పత్తి అయేటట్లు చేయాలనీ, కాయనూనెలను ఒక రాష్ట్రం నుంచి ఇంకొకరాష్ట్రానికి పంపడం ఒక నిర్ణీత క్రమాన జరగేటట్లు చూడాలనీ, పరదేశాలకు జరిగే ఎగుమతులు సాధ్యమైనంత వరకూ విత్తులు రూపానకాక నూనె రూపానే జరిగేటట్లు చేయాలనీ, ఇందుకుగా ఎక్కువగాను గలను ఉత్పత్తి ప్రాంతాలకు సరఫరాచేయాలనీకూడా వారు తీర్మానించారు.

ఎరువుల వినిమయం

ప్రతి రాష్ట్రంలోనూ, పెద్దసంస్థానంలోనూ ఎరువుల కంట్రోలర్‌ను నియమించాలనీ, అతడు ఆ ప్రాంతానికి అనువైన ఎరువు పద్ధతులను ప్రబోధించి, ఆ ఎరువులు కంట్రోలు ధరలకు లభించేలా చేయాలనీ, ఈ విషయంలో రాష్ట్రాలమధ్య జరిగే ఎగుమతి దిగుమతుల కోటాలు అందుకు సంబంధించిన ప్రభుత్వాల అంగీకారంతో నిర్ణయమవాలనీ వారు తీర్మానించారు.

అవసరమైనచోట్ల విత్తులనూ, ఎరువులనూ నిల్వచేసేందుకు కావలసిన ఇళ్లకట్టడపు పనికరాలనూ, వ్యవసాయ పనికరాలకు వలసిన ఇనుము, ఉక్కులోహాలనూ, తదితర యంత్రసామగ్రినీ, కేంద్రప్రభుత్వం సప్లయి చేయాలనికూడా వారు తీర్మానించారు.

రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల కర్తవ్యం

వచ్చే రెండు సంవత్సరాలలో ఆహార పదార్థాల అధికోత్పత్తికి తాము నిర్ణయించుకొన్న కార్యక్రమం ఏమిటో దానినీ, ఎంత పంట అధికంగా పండుతుందని తమ అభిప్రాయమో దానినీ రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలవారు భారత ప్రభుత్వానికి తెలియచేయాలనీ, దాని మీదట భారత ప్రభుత్వం దేశ ఆవసరాలకూ, కార్యక్రమాల వల్ల లభించే ఫలితాలకూ మధ్య కనపడే వ్యత్యాసాన్ని సరిపుచ్చడానికి అనువగు విధిని కల్పించాలనీ కూడా వారు తీర్మానించారు.

భారతదేశ పారిశ్రామికాభివృద్ధి

అమెరికాలో భారతశాస్త్రవేత్తల ప్రచారం

న్యూయార్క్, జనవరి 31: ప్రముఖ అమెరికన్ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్థులు సభ్యులుగాగల న్యూయార్క్ అడ్వర్టయిజింగ్ క్లబ్బువారు బుధవారం నాడు ప్రస్తుతం అమెరికాలో పర్యటనం చేస్తున్న భారత శాస్త్రవేత్తల గౌరవార్థం విందుచేశారు. ఇండియా ఇన్‌డస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సర్ జ్ఞానచంద్ర ఘోష్ ఇండియా పత్తిపరిశ్రమల టెక్నలాజికల్ లేబరేటరీల డైరెక్టర్ డాక్టర్ నాజిర్ అహమ్మద్‌గారలు భారతదేశ ప్రణాళికలగురించీ, పారిశ్రామిక విస్తరణనుగురించీ ప్రసంగించారు.

భారతదేశ పారిశ్రామికాభివృద్ధిని అమెరికా సహృదయతతో పాటించి సహాయపడాలని ఘోష్‌గారన్నారు. స్వాతంత్ర్య రక్షణ విషయంలోనూ, మానవహక్కుల సంరక్షణ విషయంలోనూ రక్తాన్ని అర్పించి అమెరికా, భారతదేశాలు సన్నిహితత్వాన్ని సాధించినవనీ, మిగతా దేశాలన్నీ అభివృద్ధి చెందగా భారతదేశం ఒక్కటీ వెనుకపడి వుండరాదనీ, భారతదేశ అభివృద్ధికి అమెరికా సహాయపడాలనీ అహమ్మదుగారు ప్రసంగించారు.

భారతీయ శాస్త్రజ్ఞులకు అమెరికాలో సన్మానం

అమెరికాలో ప్రస్తుతం పర్యటనం చేస్తూ ఉన్న విఖ్యాతభారత శాస్త్రజ్ఞుల గౌరవార్థం ఇండో అమెరికా సయిన్సు సంఘంవారు ఈరాత్రి విందు గావించారు. ఆ సందర్భంలో డా॥ కృష్ణలాల్ శ్రీధరాణిగారు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయంగాని పరిశ్రమలుగాని శాస్త్రపద్ధతులలో బాగా అభివృద్ధి కావటానికి పిరిచేయూ యే ముఖ్యావసరమని అన్నారు.

సాంఘిక సంస్థలతో సంపర్క ముండరాదు

ముస్లిమ్ నాయకునికి మహాత్ముని సలహా

సూరత్, ఫిబ్రవరి 2: "మహమ్మదీయ జనసామాన్యమునకు నేనజేయు నిజముగా మీరు వాంఛించుచున్న యెడల ప్రత్యేక సాంఘికసంస్థలతో సంపర్కము పూర్తిగా మాని వేయవలెనని నేను మీకు సలహానొసంగుచున్నాను' అని కెయిరా ముస్లిమ్ కాంగ్రెసు నాయకునితో గాంధిమహాత్ముడు చెప్పెను. ఈ మహమ్మదీయ నాయకుడు యిటీవల సేవాగ్రామములో మహాత్ముని కలిసికొని హిందూ మహమ్మదీయ సఖ్యతను గూర్చి దీర్ఘముగా చర్చించియుండెను.

(యు. ప్రె)

ఒక్కని గూడ ఉరి తీయరాదు

గాంధిమహాత్ముని ఆశయము

నాగపూరు, ఫిబ్రవరి 2: ఉరిశిక్షను రద్దుచేయించుట కేర్పరుపబడిన సంఘాధ్యక్షుడు ఎస్. ఎస్. హర్కారాగారు నిన్న సేవాగ్రామములో మహాత్ముని కలిసికొని బేటూలు, చిమూరు, అష్టి కేసులలో విధింపబడిన మరణదండనములను రద్దుచేయించుటకు తమ సంఘము చేసిన కృషిని వివరించి చెప్పిరి. హర్కారాగారు చెప్పినదాని నంతటిని మహాత్ముడు సావధానముగా విని ఒక్కని గూడ ఉరి తీయరాదని తాను వాంఛించుచుండెననియు ఈ ఆశయముతోనే గీతాను పనిచేయుచుండెననియు చెప్పెను. (యు. ప్రె)

లాహోరుసభకు జిన్నాగారి ఎన్నిక

మద్రాసు, ఫిబ్రవరి 2: లాహోరులో జరగబోవు అ. భా. ముస్లిములీగు మహాసభకు యం. ఏ. జిన్నాగారిని అధ్యక్షులుగా యెన్నుకుంటూ మదరాసురాష్ట్ర ముస్లిములీగువారు నిన్నరాత్రి తీర్మానించారు.

నాయకత్రయ సమావేశం

రాజ్యాంగ వ్యవహారాలే ప్రధాన విషయాలు

గతరాత్రి రూజువెల్టుగారి 63 వ జన్మదిన సందర్భమున జరిగిన విందు సమావేశంలో రూజువెల్టుగారు హాజరుకాలేదు కాని, ఆయనకు బదులుగా ఆయన భార్య మాట్లాడింది. నిన్నటిదినం కామన్సుసభలో ప్రధానమంత్రియగు చర్చిలుగారు హాజరుకాలేదు. వారితరఫున ఉపప్రధానియగు క్లెమెంటు ఆట్లీగారు సభ్యులప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. నేటిదినం పార్లమెంటుసభలో బ్రిటిషువిదేశాంగ మంత్రియగు ఆంథోనీ యీడెనుగారు హాజరుగాలేరు. వారిస్థానే స్వదేశాంగమంత్రియగు రిచర్డ్సుగారు సభ్యులప్రశ్నలకు జవాబులుచెప్పారు. రూజువెల్టుగారి రాయబారియగు హారీహాప్కిన్సుగారు ఇటీవల లండనుకు, ప్యారిసుకు, రోముకు అతివేగంగా వెళ్ళివచ్చారు. ఇపుడు వారు ఏదో ఎవరికీ తెలియని ఒకఊరికివెళ్ళినారని తెలిసింది. ఈ సందర్భ పరిస్థితులన్నీ పరికించి చూస్తే నాయకత్రయసమావేశం జరుగుచున్నదనియే ఊహించాలి కాని, మనకున్న సందేహం యేమిటంటే, యీ ముగ్గురు నాయకులు ఎక్కడ సమావేశమవుతున్నారు?

జర్మనీకి యుద్ధవిరామమరతు లేవిధంగా నిర్ణయించాలి

రష్యను సేనలు వేగంగా ముందుకు చొచ్చుకొని పోతూ ఉన్నసమయంలో చర్చిలు, రూజువెల్టు, స్టాలినుగార్ల సమావేశ సమాలోచనలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జర్మను సైన్యం యుద్ధం చాలించి అకస్మాత్తుగా ఆస్ట్రియనాక్రమణం చేసిన సందర్భంలో జర్మనీతో ఏ విధంగా మిత్రరాజ్యాలవారు వ్యవహరించాలి, అనే విషయం ముఖ్యంగా యిప్పుడు నిర్ణయించవలసియున్నది. యుద్ధానంతరం జర్మనీ రాజ్యాన్ని మిత్రరాజ్యాలవారు ఏ విధంగా తమ వశంలో ఉంచుకోవలెనో అప్పుడు ఇటివరకే నిర్ణయింపబడింది. ఇప్పుడు అకస్మాత్తుగా జర్మను సేనాపతులు యుద్ధం చాలించి తూర్పు రంగంలో ఉన్న రష్యనులకు లొంగి లోబడి రష్యాతో సమాధానపడతామనే యెడల ఏం చెయ్యాలి అనే విషయం నాయకత్రయంఆర్జంటుగా ఆలోచించవలసి యున్నది.

అమెరికను విదేశాంగ సహాయ కార్యదర్శి ఇటలీలో ఉన్నాడు

రోము, జనవరి 31: అమెరికా విదేశాంగ సహాయ కార్యదర్శి యగు స్టెటినసు గారు ఇటలీకి వచ్చారని నేడు అధికారరీత్యా ప్రకటింపబడింది.

పెద్ద ప్రకటన మిత్రరాజ్య నాయకులు చేస్తారు

లండను, జనవరి 31 : జర్మనీ బేషరతుగా లొంగిపోవడం అంటే యేమిటో, అందుకు నిర్ణయించిన నియమము లేమిటో ఇటలీ విషయంలో ప్రకటించినట్లుగానే మున్ముందుగా మిత్రరాజ్య నాయకప్రముఖులు ముగ్గురు సమావేశమైనవెంటనే ప్రకటించెదరని లండనులో అనుకుంటున్నారు.

నాయకత్రయ సమావేశంలో యుద్ధతంత్రములనుగూర్చిన చర్చలకంటె ముందు ఏర్పడవలసిన రాజ్యాంగ వ్యవహార సంబంధములగూర్చిన చర్చలు ముఖ్యంగా జరుగుతాయి అని హారీహాప్కిన్సు నొక్కివక్కాణించాడు. చర్చిలుకన్నూ స్టాలినుకన్నూ కొన్ని ముఖ్య సారాంశములను రూజువెల్టుగారు తెలియజేశారని చాలామంది అనుకుంటున్నారు. ఆమాట నిజమని ఇపుడు అనుకోవచ్చు. శత్రువిముక్త రాజ్యాలలో వేనియందున్నూ అతివాద పక్షమువారికిగాని మితవాదపక్షమువారికిగాని, ప్రభుత్వాధికారమును ఒప్పజెప్పరాదని రూజువెల్టు స్పష్టముగా తెలియజేయగలడు. జర్మనీ వ్యవహార విషయములో మిగిలిన రెండు మిత్రరాజ్యాలు తన సలహాలను అనుసరించవనియె డల, వారి నిర్ణయములను అధికారరీత్యా తాను నిరాకరించుటకుకూడా రూజువెల్టు పూనుకొంటాడు. తనమాటను మిగిలిన రెండు మిత్రరాజ్యాలు శిరసావహించకపోతే, అరువుకపులు పద్ధతి ప్రకారంగా ఇకముందు ఆ మిత్రరాజ్యాలకు అమెరికానుంచి సప్లయిలు పంపబడవు.

జర్మనీ లొంగి లోబడిన యెడల దానిని ఏమిచెయ్యాలో ప్లానులన్నీ నిర్ణయింపబడినవి. కాని, యీ ప్లానులను అమలు పరచుటకు కావలసిన తగినంత సాధన సంపత్తి సిద్ధంగా లేదు. జర్మనీలో రష్యావారు ఆక్రమించిన ప్రాంతంలో ఏమి ఏర్పాట్లు చేయదలంచియున్నారో ఆ వివరాలు లండనులోని ప్రముఖులకు ఇంకా సరిగ్గా తెలియనే తెలియవు.

పరిషియాలోని నూనెగనుల విషయంలో పరస్పరసమాధానం

పరిషియాలోని నూనెగనుల వ్యవహారంలో అమెరికా, ఇంగ్లండు, రష్యాలకు పరస్పర సమాధానం ఏర్పడగలదని నాకు గట్టి నమ్మకమున్నది. అని బ్రిటిషు విదేశాంగ సహాయకార్యదర్శి యగు జార్జిహాలు గారు నేడు కామన్సు సభలో సెల్లడించారు. కాని యీ వ్యవహారంలో మూడు రాజ్యాలవారున్నూ సవిస్తరంగా ఏమిన్నీ చర్చించలే దన్నారు. కార్మికపక్షసభ్యులైన ఆల్ఫ్రెడ్ ఎడ్వర్డ్సుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా జార్జిహాలుగారు పైరీతిగా జవాబు చెప్పారు.

జపాన్ యుద్ధంలో బ్రిటిన్ బాధ్యత

అమెరికా అనుమానాలకు ఆధారంలేదని బ్రిటిష్‌మంత్రి

లండన్, జనవరి 31: యూరప్ యుద్ధం ముగిశాక బ్రిటన్ చల్లగా జారుకొని, జపాన్‌పై యుద్ధం జరిపే బాధ్యతను అమెరికాపై వదలివేస్తుందని అమెరికాలో చాలామంది అనుకొంటున్నారని కన్సర్వేటివ్ పక్షానికి చెందిన సర్ వేలర్ వేకఫీల్డు ఇన్వాళ కామన్స్‌లో అన్నాడు.

ప్రభుత్వం తరఫున రిచర్డ్సుగారు సమాధానమిస్తూ అటువంటి అభిప్రాయానికి ఆధారంలేదనీ, జపాన్‌తో యుద్ధంచేసే విషయమై బ్రిటిష్‌వారి నిశ్చయం ఇదివరకే ప్రధానమంత్రివర్గాల ప్రసంగాలద్వారా వెల్లడైందనీ, బ్రిటిష్‌సైన్యాలు ఇప్పటికే ప్రాచ్యరంగ యుద్ధంలో పాల్గొంటున్నాయనీ, యూరప్ యుద్ధం ముగియడంతోడనే వాటిసంఖ్య ఇంకా అధికమౌతుందనీ అన్నాడు. ఇదంతా తటస్థవాదులు చేస్తున్న ప్రచారం అని కూడా అన్నాడు.

* * *

యుద్ధానంతరం భారతదేశంలో సాంఘిక పునర్నిర్మాణం ఒక క్రమాన్నుసరించి జరగాలనీ, స్వరాజ్యంవచ్చాక మన దేశాన్ని మనం రక్షించుకొనేందుకు మొత్తం నాలుగున్నరకోట్ల పైనికు లుండాలనీ డాక్టరు ముంజె తిరువేంద్రంలో మాట్లాడుతూ అన్నాడు.

* * *

అరబ్ దేశాల సమాఖ్య విషయమై ఆలోచనలు జరిపేందుకుగాను ఫిబ్రవరి మధ్యలో సమావేశం అవవలసిందిగా అరబ్ రాజ్యాలవారిని కోరుతూ ఈజిప్టుప్రభుత్వం ఒకటి రెండు రోజులలో ప్రకటిస్తుందనుకొంటున్నాడు. సమావేశం ఈజిప్టులో జరుగుతుంది.

బ్రెస్లా ప్రాధాన్యం

జర్మనీ పశ్చిమఖండానికి లొంగిపోవడానికి ఎలాటి ఆధారమో తూర్పుపట్టున బ్రెస్లా అలాంటిది.

రైన్‌నదిమీది కొలోన్ జర్మనీకి యూరప్ పశ్చిమ ఖండానికి వ్యాపారానికేమి, నాగరక ప్రచారానికేమి కూడలిగా ఉండి భాగ్యవనరమై ప్రసిద్ధి చెందింది.

కాని ఓడరేవుమీది బ్రెస్లా అంత గొప్పదికాకపోయినా జర్మనీకి యూరప్ అగ్నిమూల భాగానికి సంధానగా ఉండి సంపన్నమైంది.

పాత యుద్ధందాకా రెండూ ఆకారానికి జనాభాకి సరిపోలినవే గాని తరవాత మారిపోయింది. మూడో నగరంగా లెక్కకు వచ్చిన బ్రెస్లా జర్మనీ నగరాల్లోకి ఏడోది అయింది. క్రితంవారం వరకూ బ్రెస్లా విమానదాడి యెరగదు. పడమరనుంచి బ్రెస్లా ప్రాంతానికి ఎందరు తరలి వచ్చేశారో లెక్క లేదు.

ఆ గంతుకులు ఎక్కువై బ్రెస్లా జనాభా పదిలక్షలు దాటిఉంటుంది రష్యన్లు ఈ నగరం ప్రవేశిస్తే జర్మనీలోకి ఇపుడు రెండో నగరమనిపించుకుంటే బ్రెస్లా వారి వశమైనట్టే.

800 ఏళ్ళ క్రిందట బ్రెస్లా పోలండుది. కాని తరువాత జెకుక్లదీ, హంగేరియన్లదీ మళ్ళీ జెకుక్లదీ ఆపైన ఆస్ట్రియన్లదీ అవుతూ రాగా, 200 ఏళ్ళ క్రితం ప్రస్యా రాజు రెండో ఫ్రెడరిక్ జయించాడు.అది మొదలు జర్మనీదిగా ఉంది.

రైళ్లు డీకొటంవల్ల 127 మంది మరణం

మెక్సికోనగరం, ఫిబ్రవరి 1 : జాలిస్కో రాష్ట్రంలో సాన్‌జువన్ డిలాస్ లాగోస్ అనేచోట జరుగుతున్న ఉత్సవానికి ప్రయాణికులను మోసుకవెళ్లే ప్రత్యేక రైలు బండ్లు ఒకదానొకటి డీకొనడంచేత 127 మంది మరణించినట్లు తెలుస్తున్నది.

గ్రీస్ సందర్భం

విదేశాంగ కార్యాలయ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 1 : గ్రీసు సంధర్భాన్ని పురస్కరించుకొన్న తంతివార్తలనేకం బ్రిటిషు విదేశాంగకార్యాలయం వైట్ పేపరులో ప్రచురించింది. జర్మనులు వదలి పోయిందిమొదలు సాయుధ కమ్యూనిస్టుపార్టీ కొద్దిపాటిచే అయినా దేశమంతటా చీలిపోవడం జరిగింది. ఈ బాల పురుషులను ఆఘాయిత్యం చేశారని బ్రిటిషుదాయాదులు ఈడెనుకు జనవరి 15 న తంతి సందేశం. వీటికి గస్గోలంపడినోయి డెమొక్రటిక్ ఆర్చిబిషప్ వంటివారు కమ్యూనిస్టులను కలుసుకుంటూనికి ఇష్టపడలేదని రాయబారి తెలిపాడు.

ఆంధ్రరాష్ట్రం స్వయంపోషకమే

శ్రీ గుమ్మడిదల సుబ్బారావుగారు

బెజవాడ, జనవరి 28 : 'గోష్టి' సంపాదకులను శ్రీగుమ్మడిదల వెంకటసుబ్బారావుగారిట్లు వ్రాయుచున్నారు. "ఇటీవల 1-1-45 తేది బెజవాడలో శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు అఖండ భారత మహాసభాధ్యక్షులగు డా॥ రాధాకృష్ణన్ ముఖర్జీగారి కొసంగిన తేనీటి విందుసందర్భమున ఆంధ్రరాష్ట్రముయొక్క ఆర్థిక స్వయంపోషకత్వమును గూర్చి శ్రీరాధాకృష్ణుగారి అభిప్రాయములను గూర్చి ఆంధ్రు లందరకు ఆశ్చర్యమును, కొంతవరకు ఆగ్రహమును కల్గుటయేగాక, ఆంధ్రదేశమందలి ప్రధాన పత్రికలను తీవ్రమగు ఖండనవ్యాసములను ప్రకటించినవి.

తేనీటి విందొసంగిన శ్రీ వెంకటరెడ్డిగారును, నాటిసభకు హాజరైన పలువురు మిత్రులును,ఆంధ్రరాష్ట్రమునుగూర్చి పత్రికలలో ప్రచురితమైన భావములు నాటి శ్రీరాధాకృష్ణుగారి ప్రసంగమునకు భిన్నముగనున్నవనియు, మన ప్రతికక్షులు ఎట్టి సాకులు చెప్పినను ఆంధ్రరాష్ట్రముస్వయంపోషకమగుననియు, అందుచేతప్పక ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రి ముండి తీరవలయుననితమ యభిప్రాయమనియు డాక్టర్ ముఖర్జీగారు ఆనాడు తెలిపినటులు యీ మిత్రులు చెప్పిరి.

ఇంతవరకు ప్రకటితమగు అభిప్రాయములను బట్టి అలహాబాదా ప్రొఫెసర్ శ్రీ వేణీప్రసాదుగారును, హిందూమహాసభాధ్యక్షులగు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీగారును మాత్రమే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమునకు వ్యతిరేక భావములను దెల్పియుండిరి. (ఇటీవల బిలాస్‌పూర్ సమావేశమందు హిందుమహాసభ భాషాప్రయుక్త రాష్ట్ర సూత్రము నంగీకరించిన పిమ్మట శ్యామప్రసాద్ ముఖర్జీగారు కూడ గతేవారపు తమ ఢిల్లీ ప్రసంగములో యీసూత్రమున కనుకూలముగ మాట్లాడిరి. కాని రాధాకృష్ణన్ మాత్రము యిదివరకే ఎన్నియోసార్లు రమంతట తాముగనే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రిముండి తీరవలెనని వాక్రుచ్చిరి. ఈవిషయముగనే వారు తిరిగి 2-1-45 న నాతోకూడ తెల్పిరి. అట్టివారు ఆంధ్రరాష్ట్రముగూర్చి వ్యతిరేకభావమును తెల్పుదురనుట హాస్యాస్పదము. 1-1-45 నాటి ఇష్టాగోష్ఠి సంభాషణల రిపోర్టు పత్రికలలో అబోహలను కల్పించెననుటకు సందేహములేదు. మన రాష్ట్ర ప్రతికక్షులు తెల్పు కొన్ని ఆక్షేపణలు కేవల నిరాధారములని బుజువుచేయుటకు మాత్రమే శ్రీరాధాకృష్ణన్‌గారి ఆర్థికవిషయమును హెచ్చరించిరనుట నిస్సంశయము. వీరింతవరకు ఆంధ్రులు కొనర్చినసేవకై ఆంధ్రులెల్లరును వారికి కృతజ్ఞులు. ఇకముందును వారు మన రాష్ట్ర సేవచేయుదుమని తెలుపుట మనకు సంతోషదాయకము.

అసలు ఆర్థికవిషయము

ఇక అసలువిషయమై ప్రత్యేక రాష్ట్రమును కోరు ఆంధ్రులము మన భావి రాష్ట్రము స్వయంపోషకమగునా? కాదా యను విషయమును జాగరూకతతో పరిశీలించుట యవసరమే. ఈవిషయమునే లోగడ శ్రీదేశభక్త వెంకటప్పయ్యపంతులు, కీ॥ శే॥ వేమవరపు రామదాసుపంతులు, శ్రీవావిలాల గోపాలకృష్ణయ్యగారలు లెఖల రూపముగ పరిశీలించి ఆంధ్రరాష్ట్రము సంపూర్ణముగ స్వయంపోషకమగునని ఋజువుచేసియుండిరి. లోగడ 1941 లో సర్ విజయరాగారు ఆంధ్రమహాసభాధ్యక్షతవహించిన వెంటనే శ్రీ ప్రకాశగిరి వెంకట సుబ్బారావుగారి సహాయపై యీ విషయమై ప్రత్యేక కమిటీయొకటి నియమింపబడి ఆకమిటీయొక్క శిఫారసులు శ్రీధర సింహదేవర సత్యనారాయణ కమిటీ నివేదిక యను పేర ఆంధ్ర మహాసభవారిచే ప్రకటితమై, ఆంధ్రదైనిక పత్రికలలో విపులముగ ప్రచురించబడినది ఆ నివేదిక యందలి సారాంశములమాత్ర మిట ఆంధ్రలోకమునకు జ్ఞాపకపరచుచున్నాను

"పైన చూపించిన లెక్కల ప్రకారము ఆంధ్రరాష్ట్రపు నికరాదాయము 750 లక్షలుండునని సూచించబడినది ఇందు వ్యయము 6 కోట్లు తీసివేసినను, 150 లక్షలు ఇంకను మిగులగలదని తేలుచున్నది ఆదాయములో 50 లక్షలు త్రోసివేసినను ఆంధ్రశిల్పులకు 1 కోటి రూపాయలు నికరాదాయము మిగులగలదని స్పష్టీకరించవచ్చును." (నివేదిక 7 వ పుట) అటులనే రాష్ట్రీయ ఆస్తి, అప్పల విషయమై కూడ కమిటీవారు పరిశీలించి "ఆంధ్రుల వంతు అప్పు కంటె ఆస్తియే హెచ్చుగా నుండునని యును, చెన్నరాజధానిలోని ఆంధ్రేతర భాగములు ఆంధ్రరాష్ట్రమునకు ముదరాయాయపలసి యుండుననియు వీటిని బట్టి ఋజువగు"నని ప్రకటించిరి.

దరిమిలా సందర్భాలు

ఈ నివేదిక తేదీ 25-6-42 ఇందలి లెఖల్లో దాదాపు యుద్ధప్రారంభము నాటివి. అప్పటికీ, యిప్పటికీ, ప్రపంచమే తారుమారైనది. (1) చెన్నరాజధాని ఆదాయము 15 కోట్లనుండి 30 కోట్ల చిల్లరకు పెరిగినది. అంటే ఆంధ్ర ఆదాయము కూడా రెట్టింపు అయిఉండాలి (2) వ్యయము కూడా అట్లాగే పెరిగినా గానీ, ఆంధ్రజిల్లాలకు ప్రత్యేకించి అయిన వ్యయము మితిమీరి హెచ్చిపోయిన దనుకోడానికి యెట్టి హేతువులు కనిపించవు (3) లోగడ టి. భుజంగరావుగారు భయపడినట్లుగా ప్రొహిబిషన్‌వల్ల కోటి రూపాయిలు లోటు తగులు తుందేమో అన్న వాదన కూడా యిప్పుడు నిర్హేతుకమయి పోయింది. శ్రీమాన్ సి. ఆర్ ప్రస్తుత అడ్వయిజర్ల ధర్

ఉద్రేకము వెంబడే నిస్సత్తువ



మానవజైతన్యాన్ని అదునికజీవితం అన్నివిధాలా ఉద్వేగపరచటంవల్ల మానవుడు తన శక్తిని దుర్వ్యయపరిచి చివరకు తన "వరాలమీద జీవించటం" మొదలు పెడతాడు. అటుపైన కలిగే నిస్సత్తు డాక్టర్లకందరికీ మపరిచితమైనదే: ఆకలీ, శక్తీ క్షీణించటమూ, ఇంద్రియవాంఛలు వన్నగిరిటమూ. ఒక్కొక్కప్పుడు మానవుడు పూర్తిగా కూలిపోవటమూ.

త్వరలో మేలుకోండి!

మీరు మితంపాటించక మసలుతూన్నట్లయితే మీ ఆరోగ్యం సంపూర్ణంగా క్షీణిమయేదాకా ఉపేక్షించక నేడే అలంబిక్ వారి నెర్వితోన్ పుచ్చుకొనటం ప్రారంభించండి. ఈ అద్భుతమైన టానిక్కు మీ వరాలకు కొత్తజీవం చేకూర్చి మీకు మానవ శక్తినిస్తుంది. అధికమైన లాభంపొంద గలందులకు నెర్వితోను పుచ్చుకునే కాలంలో మీరు మీ వ్యాపకాలను జాలవరకు తగ్గించటం మంచిది.

Alembic

నెర్వితోన్

నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోలెడిస్ట్రిబ్యూటర్లు:
అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగు యేజన్సీ (మద్రాసు)
154, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

శోచనీయమైన విషయము

కోటా, తదితర నిర్బంధాలవల్ల వైద్యులకు, ప్రజలకు ఏంజియర్సు ఎమల్షను Angier's Emulsion స్టాకు తక్కువకావడం శోచనీయమైన విషయం.

మార్కెటులకు సరకు సరఫరాచేయుటకు మా శాయశక్తులూ పాటుపడుతున్నామని మా ఖాతాదారులందరు తెలిసికొనగోరెదము. కాని యీ యుద్ధ పరిస్థితులవలన, ఒక్కొక్కప్పుడు సరఫరాలు చాలినంత ఉండకపోవచ్చును.

'వర్తకులను నిందించవద్దు—వారు మా సరకులలోపేగాకుండా, యితరసరకుల లోటునుకూడా భరించవలెను. 'ఏంజియర్సు ఎమల్షన్' 'Angier's Emulsion' సరకరాలను పొందటానికి, మానవ మూలను చేయగల్గిందంతా వారుచేశారంటే, మీరు నమ్మరాని యెంచుతాము. యుద్ధప్రతిబంధకముల వలన సప్లయిలు మితపరుపబడినవి.

ANGIER'S Emulsion

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశెంబరు)

అనుమతింపబడిన మూలధనం	రు 5,25,00,000	చెల్లింపబడ మూలధనం	రు 2,50,95,100
వసూలుపడిన మూలధనం	రు 5,04,39,600	రిజర్వు, తదితర నిధులు	రు 2,52,09,500

ది 30-6-44 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 89,81,41,000.

హెడ్ఆఫీసు: మహాత్మగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంతటా 230కిపైగా బ్రాంచీలు, సేఫ్‌టీ వాల్టులు గలవు. మానేజింగు డైరెక్టరు: హెచ్. పి. కాప్టెన్, జి. పి. డైరెక్టర్లు:—సర్ హెచ్. పి. మోడి, కె.బి.యి. (చైర్మన్), హరిదాస్ మాధవదాస్‌గారు, అర్‌దేశిర్ బి. దుబాష్‌గారు, దిన్‌షా డి. రోయల్‌గారు, వికల్‌దాస్ కంజీగారు, నూర్ మొహమ్మద్ ఎం. చినాయ్‌గారు, రావుబహదూర్ బి. రామలింగంగారు. ధరంసే ముల్‌రాజ్ భాటియాగారు. అన్నివిధములను బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

దక్షిణ ఇండియా బ్రాంచీలు:-అనోని, అల్లెప్పి, బెజవాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, డోన్(ద్రోణాచలం), ఎర్నాకులం, సంకరన్, కాలికట్, కర్నూలు, మంగళూరు, మధుర, నంద్యాల, శాలికట్, పాల్లచ్చి, సేలం, తిరుప్పూరు, ట్రిచూరు, తూత్తుకుడి, ఉడమలపేట, విరుధునగర్, తిరువల్వేలి, వడవు, యీరోడ్డు, తొడుపత్రి, రాజమండ్రి, తిరువిశాపల్లి, వెలూరు, గుంటూరు, కానూర్, దిండిగల్, కరూర్, కుంభకోణం, రాజపాలయం, తిరువారూర్, తాంబేపల్లి మొదలైనవి.

లండన్ ఏజెంట్లు:-బార్‌క్లేస్ బ్యాంక్ లి., మెసర్సు మిడ్‌లాండ్ బ్యాంక్ లి., న్యూయార్కు ఏజెంట్లు:-ది గ్యారంటీ ట్రస్టు కం. ఆఫ్ న్యూయార్కు.

టెలిగ్రాము: "జ్యోతి" తిరుచినాపల్లి. రిజిష్టర్డు నెం. 4780

జ్యోతి స్పెషల్ & **సన్ బ్రైట్**

పత్రిమలు

మా ఫ్యాక్టరీ తయారీపు.

ప్రతి ఆర్డరు గమనించబడును

అన్ని దిక్కుల సరాసరి లంగళ్లలో దొరకును

తయారుచేయువారు: K. అళగిరి మనవాళన్ శెట్టి & కో., జ్యాయలర్సు — తిరుచినాపల్లి.

మధుమాలిక

అతిమూత్రము, మధుమేహము
శరీరముక్షీణించుట వెంటనేనివారించును. 15 రోజులకు బౌ॥ రు 3-0-0

మోడల్ ఫార్మసీ, ఏలూరు.
ప్రొప్రయిటర్సు= వేంకటరామ అండ్ కో

ఓంగోలు పశువుల సంత సభ

ఒంగోలు, జనవరి 28: నిన్న సాయంకాలము పశువుల ఆసుపత్రి ఆవరణములో ధారా గోపాలశాస్త్రిగారి అధ్యక్షతన సంత సమావేశము జరిగెను. కోశాధిపతిని ఎన్నుకొనుటకు జరపుచున్న యీ సభలో వరదా శ్రీరాములు నాయుడుగారిని ఎన్నుకొనవలెననియూ, సంత జరుపుటకు అధికారులు, అధికారేతరులు, అన్ని పార్టీల వారిసహాయ మవసరమనియు గోపాలశాస్త్రిగారు వివరముగా జెప్పిరి. శ్రీ నరహరి పద్మనాభంగారు లేని సభకు హాజరుకానివారిని కోశాధికారిగా ఎన్నుకొనినవారు ఒప్పుకొనరేమోయనిరి. అధ్యక్షులు వారు ఒప్పుకొన్నారనిరి. మందుగనే నాయుడుగారితో ఏర్పాటు గావించినట్లున్నదని విజయరామరాజుగారు రనిరి పత్రములలోకోశాధిపతిపదని ఏర్పాటు ఎన్నికలు అని వున్నది. లోగడసభలో ప్రపోజు చేసిన సబ్‌కలెక్టరుగారు సభకు హాజరైరి శ్రీరాములు నాయుడుగారు మాత్రము హాజరు కాలేదు.

సభ ముగిసినపిదప కొందరు అధ్యక్షుని జేరి తమకు కార్యదర్శి రసీదు పుస్తకము లనిచ్చుట నిరాకరించెనని చెప్పిరి. కాని సభకు కొన్నిగంటల పూర్వమే అధ్యక్షులవారి వుత్తరువుపై 41 మంది సభ్యులుగా జేరిరి. యీ 41 మందిలో కొందరిని కార్యనిర్వాహక వర్గములో జేర్చుకొనవలసినదని కొందరు అడిగిరి అధ్యక్షులు తాను సభ ఉపన్యాసములోనే వారము రోజులలోపల ఒక సభ గావించి ఫిర్కావారీగా నిర్వాహకవర్గమును మార్పు జేసెదననియు మనకు అవసరమయినపుడు నిబంధనలు మార్పుటకు వీలులేదనియు, తగిన మార్పులు త్వరలో జేసెదననియు, వారి అనుమానము లన్నియు ఆ సభలో దీర్చుకొనవచ్చునని జెప్పిరి. తమకు రైతు సంఘమునకు చాల అన్యాయము చేసినారని అరచుచు కొందరు తమ వాదోపవాదములతో ప్రవర్తించసాగిరి. యీ గలభా సభ ముగిసిన షుమారు గంటవరకు ముగియలేదు.

కమ్యూనిస్టులు నిన్న మధ్యాహ్నము పార్టీ ఆఫీసులో మీటింగుజరిపి సంత విషయములో ఒక నిర్ణయమునకు వచ్చినట్లున్నా వెంటనే 41 మంది యీ సంత సంఘంలో సభ్యులుగాజేరి సాయంకాలము జరిగిన యీ సంత సమావేశములో యీ గలభా చేసినట్లును తెలియుచున్నది.

అక్షేపణ

ఒంగోలుతాలూకా రైతుసంఘ అధ్యక్షుడు కార్యదర్శులు గోగినేని న్యాపాథక్తరాజు, ఎం. కేశవులుగారలు ఇట్లు వ్రాస్తున్నారు:

పశు పోషణలో రైతులకు ఉత్సాహము కలిగించుటకుగాను ఒంగోలులో ప్రతి సంవత్సరము పశువుల సంత జరుపబడుతున్నది.

జనవరి 7 వ తేదీన శ్రీ ధారా గోపాలశాస్త్రిగారి అధ్యర్యమున (వీరు కాంగ్రెస్ పాలకా సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.) ఒక కమిటీ ఏర్పర్చారు. సంత ప్రాథమిక సభ్యులు కానివారినిగూడ ఇందులో కమిటీసభ్యులుగా తీసుకొన్నారు. తరువాత శ్రీరాములు నాయుడుగారిని కోశాధికారిగా తీసుకొంటేనే ఈ కమిటీని గుర్తించుతానని అన్నట్లుగా తెలుస్తున్నది. అందుమీదట 27 వ తేదీన తిరిగి సంతసభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సంత సంఘ సభ్యులను చేర్పించటానికి సభ్యత్వ పుస్తకాలు ఇమ్మని రైతులు అడుగగా కొంత మందికి ఇచ్చిన కార్యదర్శి శ్రీ మల్లాది కామేశ్వరరావుగారు (పశువుల డాక్టరు) ఇవ్వ నిరాకరించారు. కాగితాల మీద చేర్పించుకొని వెళ్లితే రైతులకు ఒత్తిడిమీద సభ్యత్వాన్ని అంగీకరించారు. శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు వారి అనుచరులు రాజేశ్వరరావు, వగైరాలు శ్రీరాములు నాయుడుగార్ని అంగీకరించారు. గ్రామాలకు తగు ప్రాతినిధ్యంలేదు. కాబట్టి కక్షువమంది రైతులను తీసుకోవాలని శ్రీ సూదనగుంట హనుమయ్యగారు (సంత కమిటీ సహాయ కార్యదర్శి) కోరారు. అధ్యక్షులైన శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు వారి అనుచరులు ఇందుకు వ్యతిరేకించారు. దానిపై ఓటింగు తీసుకోమని రైతులు కోరారు. హాజరైనవారిలో 75 మంది రైతులున్నారు. శాస్త్రిగారి అనుచరులు 15 మంది మాత్రమే ఉన్నారు. ఇక లాభములేదనుకొని నిరాకరించారు. తడవ తడవకు రావాలంటే పనిరోజుల్లో ఎంతో కష్టము.

చిత్తూరు లలితకళాసమితి

చిత్తూరు, జనవరి 29: స్థానికలలితకళా సంఘంవారి యూజమాన్యాన జిల్లాకలెక్టరు జనాబ్ కరంతుల్లాగారి అధ్యక్షతకింద 27 వ తేదీ సాయంత్రం శ్రీమతి వైకం సరస్వతీ అమ్మాళ్ గారు టౌనుహాలులో సంగీతకచ్చేరీ చేసినారు.

చిత్తూరులో బ్రహ్మశ్రీ పరాజరం సుబ్రహ్మణ్య శాస్త్రిగారి పంచమ పూర్తి మహోత్సవంజరిగింది. అన్నదానంచేశారు.

చేనేత పారిశ్రామికుల యిబ్బందులు

టెక్స్‌టయిలు కమిషనరువద్దకు రాయబారం

మదరాసు, జనవరి 31: ఇటీవల కొన్ని రాష్ట్రి చేనేత పారిశ్రామికుల సంఘము నాయకు యేర్పాటుచేయబడిన రాయబార వర్గమువారు శ్రీయుతులు ఆచార్యరంగా, ప్రగడ కోటయ్య, భట్టా కుమారస్వామి, అక్కల కోటయ్య, బి ధనపాల్‌గార్లు యీ రోజు సాయంత్రము రాష్ట్రీయ టెక్స్‌టయిల్ కమిషనరు శ్రీ యస్ వెంకటేశ్వరన్‌గారిని వారి కార్యాలయమందు సందర్శించి రాష్ట్రములో నూలు సరఫరా విషయములో యేర్పడియున్న చిక్కులను వివరించి, అందుకు పరిష్కారమార్గములను సూచించుచు యీ దిగువ విజ్ఞప్తిని అందచేసిరి.

"కమిషనరుగారు ప్రవేశపెట్టిన నూలు పంపక విధానము, గత 5 మాసములనుండి అమలులోనున్నప్పటికి, రాష్ట్రములో గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో తప్ప, మిగతజిల్లాలలో సరిగా యింతవరకును అమలుజరగుటలేదు. ఇందువలన నూలుసమస్యపరిష్కారము కాకపోవుటయేగాక, నూలువ్యాపారములో బ్లాక్ మార్కెట్టు సాగుచునేయున్నది. ఈ పరిస్థితులకు యీ దిగువ విషయాలు కారణములుగ కన్పట్టుచున్నవి.

(1) చేనేత పారిశ్రామికుల సంఘాల స్థానము పోత్సాహమిచ్చి సరియైన మగ్గముల వివరములకు సేకరించవలెను.

(2) ఆ యా కేంద్రముల లోని మగ్గములను అచ్చటి చిల్లర వర్తకులకు సంధించి, వారికి రేషనుకార్డులను యివ్వవలెను.

(3) కమిషనరుగారు ప్రతినెలా ఆయా జిల్లాలకు సరఫరాఅయిన నూలును నెంబర్ల వారిగా ప్రకటించుచుండవలెను.

(4) జిల్లా నూలు పంపకసంఘములందు చేనేత పారిశ్రామికులకు హెచ్చు ప్రాతినిధ్యము వుండవలెను. అన్నిజిల్లాలయందు అట్టి పంపకసంఘములు వెంటనే స్థాపించవలెను.

(5) స్థానిక చేనేత పారిశ్రామిక సంఘములను గుర్తించి, వారి సహకారమును తీసుకొనవలెను.

(6) సన్ననూలు మగ్గములకు పూర్తిగ సరఫరా చేయవలెను.

(7) చేనేత సహకార సంఘములందు పనిచేయని మెంబర్లకు వర్తకులు నూలు అమ్ముచుండవలెను.

(8) ఇతరజిల్లాలనుండి వలసవచ్చిన పారిశ్రామికులకు కొత్త రేషనింగు కార్డులను యివ్వవలెను.

జిల్లా	పనిచేయుచున్న మగ్గములు	కావలసిన బేళ్లు	కోటా బేళ్లు	నెలలో సప్లయి అయిన బేళ్లు
గుంటూరు	24043	2478	1329	1017
కృష్ణా	7978	835	435	321
నెల్లూరు	12484	1287	475	225

పై వివరములనుబట్టిగూడ అందుదాహరించిన జిల్లాలకేగాక, రాష్ట్రములోని మిగిలిన జిల్లాలకు కోటాలు వెంటనే తిరిగి క్రమముగా నిర్ణయించవలసియున్నది.

(4) శేలం, విశాఖపట్నం మొదలైన జిల్లాలలో జిల్లా కంట్రోలు అధికారులు పారిశ్రామిక సంఘములను గుర్తించక నూలు వ్యాపారస్థులమీద ఆధారపడి నూలు సంపకము చేయుచున్నందున, పారిశ్రామికులకు నూలు సరిగా అందక బ్లాక్ మార్కెట్టులోనికి పోవుచున్నది.

(5) ప్రణాళిక ననుసరించి ఆయా కేంద్రములలోని చేనేత పారిశ్రామికులను అచ్చటి నూలు వర్తకులతో సంధించి పారిశ్రామికులకు రేషనుకార్డులను యివ్వకపోయినందున, చిల్లర వర్తకులు నూళ్లను తమ యిష్టమువచ్చినట్లు, తమ జిల్లాలోగాని, ప్రక్కజిల్లాలలోగాని అమ్ముకొనుచుందురు. ఈ విషయము నెల్లూరు జిల్లాలోని పరిస్థితినిబట్టి చెల్లడిఅగుచున్నది. (6) ఒక వర్తకుడు ఒకచోట కోటా హోల్డరుగాను, యింకొకచోట బోగస్ వర్తకుడుగాను, మరియొకచోట చిల్లరవర్తకుడుగాను, నాలుగోచోట మగ్గాలు నేయించు వర్తకుడుగాను వుండుట. ఇందువలన మొదటినుండి చివరవరకు నూలు ఒకే చేతిలో నుండి యితరులకు సరిగ పంచిపెట్టబడకపోవుట.

యీ పరిస్థితులను సక్రమపరిచి, నూలు క్రమముగా పారిశ్రామికులకు అందించుటకుగాను కమిషనరుగారు యీ దిగువరీతిగ చేయవలెను.

(1) చేనేత పారిశ్రామికుల సంఘాల స్థానము పోత్సాహమిచ్చి సరియైన మగ్గముల వివరములకు సేకరించవలెను.

(2) ఆ యా కేంద్రముల లోని మగ్గములను అచ్చటి చిల్లర వర్తకులకు సంధించి, వారికి రేషనుకార్డులను యివ్వవలెను.

(3) కమిషనరుగారు ప్రతినెలా ఆయా జిల్లాలకు సరఫరాఅయిన నూలును నెంబర్ల వారిగా ప్రకటించుచుండవలెను.

(4) జిల్లా నూలు పంపకసంఘములందు చేనేత పారిశ్రామికులకు హెచ్చు ప్రాతినిధ్యము వుండవలెను. అన్నిజిల్లాలయందు అట్టి పంపకసంఘములు వెంటనే స్థాపించవలెను.

(5) స్థానిక చేనేత పారిశ్రామిక సంఘములను గుర్తించి, వారి సహకారమును తీసుకొనవలెను.

(6) సన్ననూలు మగ్గములకు పూర్తిగ సరఫరా చేయవలెను.

(7) చేనేత సహకార సంఘములందు పనిచేయని మెంబర్లకు వర్తకులు నూలు అమ్ముచుండవలెను.

(8) ఇతరజిల్లాలనుండి వలసవచ్చిన పారిశ్రామికులకు కొత్త రేషనింగు కార్డులను యివ్వవలెను.

కమిషనరుగారు వివిధ విషయములను గూర్చి రాయబారవర్గమువారు చెప్పిన విషయములను సాకల్యముగా విని ప్రతి విషయమునను తగినరీతిగ సహాయపడుదునని వాగ్దానమొనర్చిరి.

ప్ర. కోటయ్య.

పత్రికారచయిత్రివృత్తి

శ్రీ ద్రోవ్విడి లింగరాజుగారి ప్రసంగం

రాజమహేంద్రవరము, జనవరి 30: వెనుక "కాంగ్రెసు" వారపత్రికకు సంపాదకులుగా నుండి ఈ మధ్యనే చెఱపాలనుండి విడుదలై వచ్చిన శ్రీ ద్రోవ్విడి లింగరాజుగారి గౌరవార్థము ఆంధ్రరాష్ట్ర సంపాదకుల సంఘ సహాయ కార్యదర్శి శ్రీ చిలకమర్రి సత్యనారాయణాచారిగారు నిన్న మోడరన్ హిందూ హోటలులో అల్పాహారవిందు చేశారు.

విందు అయిన తరువాత శ్రీ లింగరాజుగారు మాట్లాడుతూ స్వరాజ్యసమరములో పాల్గొని చెఱపాలు కేగిన దేశభక్తులలో పత్రికా రచనవల్ల జీవించేవారు చాల తక్కువనీ, తాము మానమందు కూడ పత్రికారచనవల్లనే జీవించుటకు నిశ్చయించుకున్నామనీ, 1933 లో పండితారాధ్యుల నాగేశ్వరరావుగారు మొదలైన మిత్రులు జర్నలిస్టుల సంఘమును స్థాపించడానికి ప్రయత్నించారనీ, ఆ రోజులలో పత్రికారచయితల వృత్తి ఇంత అభివృద్ధికరముగా లేదనీ, తెల్పినారు.

ఆంధ్రులకు ఆంగ్ల దినపత్రిక అత్యంత అవసరమని తెల్పుచు "స్వరాజ్య" పత్రిక చేసిననేవను ఎక్కువగా కొనియాడినారు.

పరీక్షలవలన, కళాశాలలవలన జర్నలిస్టులను తయారుచేయగల మనుకోవడం భ్రమయని ప్రపంచజ్ఞానము, దీక్ష, పట్టుదల, కార్యశూరత, ఉత్సాహము పత్రికారచయితలకు అవసరమని కూడా చెప్పారు.

తూర్పుగోదావరి కస్తూరిబా స్మారక సంఘం

రాజమండ్రి, జనవరి 31: తూర్పుగోదావరిజిల్లా కస్తూరిబా స్మారకనిధి సంఘ కార్యవర్గ సమావేశం సీతానగరంలో ఫిబ్రవరి 3 వ తేదీ ఉదయం 9 గంటలకు గరిమెళ్ల కరుణాదేవిగారి అధ్యక్షతకింద జరుగుతుంది.

ఉచితము

అసలు రిస్టువాచి

మా స్థానిక న్యూగోల్డును ఎల్లరకును తెలియజేయుటకై తాత్కాలికముగా, ఈ సరుపాయము రద్దుచేయు లోపున ఆర్డరు చేయువారికి, ఒక సెట్టు కాపీలులు ఈ దిగువ తెల్పినవి ఉచితముగా ఇవ్వ నిశ్చయించినాము. ఫాన్సీ గాజుల జతలు, బొంబాయి ఫాషన్ ఉంగరములు రెండు, లాకెటుతో ఒకగొలుసు, దుద్దులజత, ఇవన్నియు మిక్కిలి అందమగు మోస్తరుగ చేయబడినవి. ఈ బంగారము ఒకపిడిరాయిమీద నిజమగు గీతగీయుము, అసలు బంగారముతో దీనిని కలుపవచ్చును. బొమ్మల కేటలాగు, పూర్తి వివరములు ఉచితము, నేడే వ్రాయుడు. లేకున్న ఆశాభంగము పొందవచ్చును.

మా ఏజంట్లకు ఏజన్సీపరకులప్రకారము అసలైన స్విస్‌మేడ్ రిస్టువాచి, 10 సంవత్సరములు పూచీ ఇవ్వబడినది, ఉచితముగ ఇవ్వబడును. వెంటనే వ్రాయుడు. 2(2-93)

FRENCH GOLD SUPPLY CO., LTD.,
Post Box 45, Delhi.

సుప్రసిద్ధ పిఠాపుర వైద్యము

శ్రీ ధన్వంతరీ ఆయుర్వేద ఔషధాలయం

నంజు, నీరు, పాండు, దగ్గులు, అతిమూత్రం, కాళ్లవచ్చులు, స్త్రీల కుసుమవ్యాధులు, మేహమచ్చలు వీటికి ప్రత్యేక చికిత్సచేయుదుము.

డా॥ రాపర్తి గంగారాయుడు & సన్స్.

బ్రాంచెస్: శ్రీరామా వైశ్య సత్రం, గుంటూరు, గాంధిచౌకు, తెనాలి.

కొత్తరకాలు! క్రొత్త పోకడ!!
నవరకు బంగారు – కాపలసినప్పుడు పట్టు చేసుకోవచ్చును

ఉంగరములు

ఇవి బంగారు గిల్టువేసిన కాపు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడుగబడి యుంది. కొద్ది ఖరీదుకే ఎక్కువ గౌరవము.

మా ఖాతాదారులందరు మా టి.పి. యస్. గోల్డ్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత పన్నె తక్కువ కృష్ణపి, అట్టు లేకుండా చేయవలసినదని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవిత కాల గ్యారంటి రశీదులను ప్రచారంలోకి పెట్టుచున్నాము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.
ఐ. పి. చార్జి రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో.,
280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు.
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

ఆలస్యమైనది

బరువు తగ్గుట మొదలు? మెల్లోజిన్ ఆరంభించండి. మెల్లోజిన్ ఒక్కటే సహజమగునివమున బహిష్టును 24 నుంచి 48 గంటలలోపున తప్పక తిరిగి బహిష్టు అగునట్లు చేయును. ఋతుదోషములను నివారింపగల దని డాక్టర్లచేతను, నర్సులచేతను సిఫార్సుచేయబడినది.

హెచ్చరిక: మెల్లోజిన్ గర్భమున్నదని శంకించినచో ఉపయోగింపకూడదు. అట్టి కాలములో ఇది గర్భస్రావము కలిగించును.

చిన్న సీసా రు. 5/8, పెద్ద సీసా రు. 10/-

GIBSON & LORD,
Post Box 12-A, (O.C.) BOMBAY.

ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికివినియోగపడునో మీకు తెలియునా?

వీర్యనష్టము, అకాలములోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, గుండెదడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములలో మీరు బాధపడుచున్నారా? అట్లయిన యీమాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తినొందుడు

32 మాత్రల డబ్బీ ఖరీదు రు 1/4-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు, బెజవాడ. నీలం & కో, మైన్‌రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యస్. శర్మ, రాజమహేంద్రవరము.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, నవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

సైనికులకు ప్రణామము

ఇండియాను రక్షించిన సైనికులకు ప్రణామం చేద్దాము:

ఇప్పుడు జపానువారి రక్షణలు కూలిపోతున్నాయి గనుక. వారిసైన్యాలు వెనకకు తరుమగొట్టబడుతున్నాయి గనుక. ఇందుకు కారణభూతులయినవారికి ప్రణామం చేద్దాము... మన స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నవారికి ప్రణమంచేద్దాము. వారు కష్టతరమైన పనిని అద్భుతంగా నెరవేర్చారు.

కోహిమా దుర్గమారణ్యాలు, పరేల్ కొండరకియలు, డిబ్రుల్ మిట్టమీదులు, వీటిపేర్లు నేటి వార్తలలో మరి కనిపించడంలేదు. కాని, ఆయాప్రదేశాలలోవుండి, వాటికోసం, యుద్ధంచేసి, వాటిని వశపరచుకున్న వీరసైనికులను మనము శాశ్వతంగా జ్ఞప్తియుంచుకుంటాము.

దారులులేని మార్గాలలో మనవాడు ముందుకువెళ్లారు. వంటినిండా బురద. చెమట. తెరిపి లేని వర్షాలను తడియడం. వీపులమీద తుపాకులబరువు. మొదలైనవాటితో మనసైనికులు పురోగమించారు. ఇంత సహనశక్తి వారికి ఎల్లాగవచ్చింది? వర్ణించడానికి మాటలు చాలవు. కాని, వారు అన్నీ సహించారు. ఇది సహనశక్తికో కూడిన యుద్ధం. మన సైనికులు, పిచ్చి రోషావేశపూరితులైన శత్రువుల నెదిర్చి పోరాడి జయించిన పరిస్థితులు యివి.

మనం జపానువారిని ఓడించగలమనీ రుజువుచేసిన మన సైనికులకు జోహార్లు చేద్దాము...

"మనము శత్రువులను తరిగ కొట్టుతున్నాము"

దేశీయ యుద్ధరంగ ప్రచురణ

TG AAA 1309

టీ సుఖదాయిని



భారతదేశపు సదధ్యేయ ప్రజల పానీయము

★

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డుచే ప్రకటితము

IK 196.TG.

ఇండియా టీలలో అతిశ్రేష్ఠము

లిప్టన్స్



వైట్ లేబల్

TG. LTK 80 Y

డుడుమాజలపాతం చెన్నరాజధాని లోనిదే

విజయనగరం న్యాయవాద సంఘంవారి తీర్మానం

విజయనగరం, జనవరి 31: 'డుడుమా జలపాతం' చెన్నరాజధాని లోనిదే నమేం దుకూ, దీని మీద ఒరిస్సా ప్రభుత్వానికి లట్టి హక్కు లేదనేందుకూ నికరమైన సాక్ష్యం ఉందనీ, కనుక చెన్నరాష్ట్ర ప్రభుత్వంవారు ఒరిస్సా ప్రజల అక్రమ కోరికలను నిర్లక్ష్యంచేసి తమ హక్కు నిలబెట్టుకోవాలనీ, ఈ జలపాతంవల్ల కలిగే ప్రయోజనాన్ని చెన్నరాష్ట్రానికే, ముఖ్యముగా ఆంధ్రప్రాంతానికే, అనువర్తింపచేయాలనీ స్థానిక న్యాయవాద సంఘం వారు మొన్ననీ మధ్య ఒక అనధికార సమావేశం జరిపి తీర్మానించారు.

తిరుపతి దేవస్థాన వ్యవహారాలు

తిరుపతి, జనవరి 30: తిరుమల తిరుపతి దేవస్థానకమిటీ పరిపాలనమునకున్న, కమిటికి ముందు శ్రీమహంతుగారి పరిపాలనమునకున్ను గల తారతమ్యములనుగుర్తించి ప్రభుత్వమువారికి, దేవస్థాన అనాధ్యక్షులైన శ్రీ డి. యస్. కె. వీరాచార్యులు వ్రాసినారు.

కమిటి సభ్యులు శ్రీ॥ బి॥ గోపతి నారాయణస్వామి కెట్టిగారు దేవస్థానములో ఉద్యోగస్థులసంఖ్యను తగ్గించుటకు తీర్మానం చేయబోవుచున్నట్లుగా తెలియుచున్నది.

తిరువూరు కో-ఆపరేటివు స్టోర్సు

తిరువూరు, జనవరి 26: ఈ నెల 25 వ తేదీ తిరువూరు కో-ఆపరేటివు స్టోర్సు కొత్త పాలకవర్గపు యెన్నికలు జరిగినవి. శ్రీ సీనం రాజగోపాలరావునాయుడు గారు అధ్యక్షుడుగాను శ్రీ ఎస్. వి ఎస్. నరసింహమూర్తిగారు కార్యదర్శిగాను శ్రీ ముక్కపాటి వెంకటస్వామిగారు సహాయ కార్యదర్శిగాను ఎన్నుకోబడిరి.

రాష్ట్రకాంగ్రెస్ ఎసెంబ్లీ

ఏలూరు, ఫిబ్రవరి 1: రాష్ట్రకాంగ్రెసు ఎసెంబ్లీ సమావేశపు ఏర్పాట్లు పూర్తి కావచ్చినవి. వచ్చే సభ్యులు శవరుపేట స్టేషనులో దిగవలెను 3 తేదీనుంచి స్టేషన్ వద్ద వలంటీర్లు టాటా. 4 తేదీ బహిరంగ సభలో రాష్ట్రనాయకులు ఉపన్యసిస్తారని శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారు తెలుపుతున్నారు.

శ్రీరామ సప్తాహమహోత్సవం

పిఠాపురం, జనవరి 30: పిఠాపురం వైశ్యసంఘంవారు శ్రీరామ సప్తాహమహోత్సవములను జరుపుతున్నారు. శ్రీ నేదునూరి విశ్వనాథం భాగవతరుగారి కరం గాప్రవచనం చాలా శోభస్కరంగా ఉంది. ప్రతిరోజు నాలుగైదు బస్తాల బియ్యంతో బీదలకు అన్నదానం జరుగుతూ ఉంది. ఇరవు పాడు గ్రామాలవారు చాలావిరాళాలిచ్చి వారు యీ సప్తాహ మహోత్సవాలకు తోడ్పడుచున్నారు.

వినయాశ్రమానికి 10 వేల విరాళం

శ్రీ సీతారామశాస్త్రిగారి విజ్ఞప్తి

చెన్నరాష్ట్రంలో నిర్మాణకార్యక్రమానికి శ్రీ రామనాథగోయెంకాగారు 10 వేలు విరాళాన్నిచ్చారని శ్రీగొల్లపూడి సీతారామశాస్త్రిగారు వ్రాస్తున్నారు. ఇప్పుడు నేనాగ్రాంలో కనూరాంధి ఇచ్చే సెలత్రీగు పొందటానికి కొందరు విద్యార్థులు వెడుతున్నారు. గుంటూరు జిల్లా వికయా, శేషుంలోనూ, మధురజిల్లాలో మరొకచోట 50 మంది చొ॥న 2, 2½ మాసాలు శిక్షణ ఇవ్వటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మేము ఆడవాళ్ళకుగూడ తర్ఫీదుఇచ్చే ఏర్పాట్లు చేస్తాం ఇందుకు చాలా నిధి అవసరం కాబట్టి గోయెంకాగారిచ్చిన నిధికి కృతజ్ఞతతెలుపుతూ మిగతావారుగూడ సహాయం చెయ్యగోరుతున్నాను.

ఉత్తర విశాఖ కరువు

భయంకరవ్యాధి

బందరు, జనవరి 29:

ఆంధ్ర విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు కొండపల్లి కృష్ణారెడ్డిగారును, కె. ఎస్. శాస్త్రిగారును ఉత్తర విశాఖకరువు సహాయము వేడుచు ఇట్లు వ్రాస్తున్నారు:

ఉత్తర విశాఖ జిల్లాలో తినుటకన్నము లేక ప్రజలు అచ్చటనుండి ఇతర జిల్లాలకు వలసపోవుచున్నారు. కలరా, మసూచికము, చలిజ్వరము, గోరుదుపుండ్లు మొదలగు ఇతర అంటు వ్యాధులు హెచ్చు అయినవి. బర్మా కౌంసిలుకు రావటమేగాక, పంటల నష్టము ఎక్కువగా కలుగుటచే వారమునకు 2 శేర్లు బియ్యము దొరుకుట కష్టముగా నున్నది. ప్రభుత్వ ఆహార శాఖ సభ్యుని అంచనా ప్రకారం మనిషికి రోజుకు 1 శేరు బియ్యం కావలయును. కాని ప్రభుత్వము వారమునకు 2 శేర్లు మాత్రము సప్లయిచేయుచున్నది.

కోస్తా ప్రదేశాలలో ఒకవింత రకపు వ్యాధి ప్రబలి ప్రజలను పీడించుచున్నది. కాలిపైనను, వీపుపైనను, చిన్నపొక్కుగా లేచి నెమ్మదిగా పెద్దదై వారముదాటిన తరువాత 3, 4 అంగుళములు కల్లి మనిషిని చంపివేయుచున్నది. ఈవ్యాధిని గురించి వైద్యులు ఏమియూ తెలిసికొనలేకపోవుచున్నారు. కట్టుకొనుటకు వస్త్రములులేక ప్రజలు చాలా బాధపడుచున్నారు. కాబట్టి విద్యార్థి సోదరులందరూ ఈభయంకర పరిస్థితుల నరికట్టుటకొరకు శక్తివంచనలేకుండా ధన, వస్త్ర, ఔషధరూపములలో సహాయముచేయవలెనని ప్రార్థించుచున్నాము.

ప్రతి విద్యార్థి కాంగ్రెసు యూనిట్ కృషిచేసి, సేకరించిన విరాళములను ఈ దినువ విలాసమునకు పంపవలయునని కోరుచున్నాను. కె. ఎస్. శాస్త్రి, విశాఖజిల్లా కాంగ్రెసు విద్యార్థుల సహాయసంఘము, విజయనగరము.

సి. ఆర్. రెడ్డిగారికి స్వాగతం

ఈ 29 సాయంత్రం ఏలూరులో రావు సాహెబ్ దామరాజు వెంకట్రావుపంతులు (ఛేర్మెన్) గారి అధ్యక్షతన జరిగిన పురపాలకసంఘ సమావేశములో, ఫిబ్రవరి 1వ రానున్న శ్రీ సి. ఆర్. రెడ్డి (ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు) పురపాలక సంఘం తరపున సన్మానపత్రం యిచ్చేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

తప్పుడు కొలపాత్రి లుపయోగించినందుకు శిక్షలు

ఏలూరు, జనవరి 29: శనివారపేట వాస్తవ్యులు. బంగాల సుబ్బారావు, మహమ్మద్ అసీఫ్ అనే వర్తకులు తప్పుడు కొలపాత్రలుపయోగించినారని వారికి ఇం పి. కో. 266 శెక్షనుక్రింద. ఏలూరు సబు మేజస్ట్రేటు శ్రీ జం. సాంబమూర్తిగారు. చెరియొకమాసం కఠినశిక్ష, రు 50/- జుర్మానా. చెల్లించనిచో మరో 15 రోజుల కఠినశిక్ష విధించారు. బీదలదగ్గర శే 3½ పట్టే కొలపాత్రను శే 3 శేర్ల కొలపాత్రగా ఉపయోగించి, ధాన్యం కొంటున్నారని నేరం ఆరోపింపబడింది.

నూజవీడు

నూజవీడులో రాజాగారి హైస్కూలులో జనవరి 27 వ తేదీని ఆంధ్రపతాకా అనే నాటకం ప్రదర్శింపబడెను. ఈ ప్రదర్శనంలో విద్యార్థులు ఉపాధ్యాయులూగూడా పాల్గొనిరి.

బారువ

28-1-1945 తేదీని బారువలో మ-రా-శ్రీయల్. యస్. పాణిగ్రాహిగారి అధ్యక్షతను హరిజన సభ జరుపబడి ఒక హరిజన సంఘమును స్థాపించుటకును, సంఘ అధ్యక్షుడుగా ఉచిత పాఠశాలను, వయోజనవిద్యాభివృద్ధికి ఉచిత గ్రంథాలయమును స్థాపించుటకు తీర్మానించడమైనది. తర్వాతసంఘమునకు మ-రా-శ్రీ, తంపర పోతజ్యోగారు అధ్యక్షులుగను శ్రీ కొత్తపల్లి నర్సయ్యగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

సర్ విజయరాఘవాచారి ఆరోగ్యాభివృద్ధి

కలకత్తా, ఫిబ్రవరి 1: ఆంధ్రపత్రికా సంపాదకులు శ్రీ శుభ్రపసాదు ఈ నెల సర్ విజయరాఘవాచారిని దర్శించారి. నాలుగు నెలల క్రిందటనే బాధపడుచుండిన శ్రీ విజయరాఘవాచారి ఆరోగ్య మభివృద్ధియగుచున్నది. వారి ఉల్లాసముగా మన్నారు ఒకమాసములోపుగా కోలుకొనగలమని ఆశించుచున్నారు.

ఆంధ్ర సంపాదకులకు విందు

అడ్వాన్సు పత్రిక న్యూస్ ఎడిటరగు శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావుగారి నిన్న నేమనల్ లాజిలో ఆంధ్ర సంపాదకులకు విందు చేసిరి. శ్రీ శుభ్రపసాదుగారు నేడు బెజవాడకు రాయలదేశ జరుచున్నారు.

ఎస్. ఏ. బ్రెల్వీ గారు

కలకత్తా, ఫిబ్రవరి 1: అ. భా. పత్రికా సంపాదక మహాసభాధ్యక్షులగు శ్రీ ఎస్ ఏ బ్రెల్వీగారికి గతసోమవారము యిచ్చట హార్తాలుగా జబ్బుచేసెను. వారి ఆరోగ్యము సంతృప్తికరముగా అభివృద్ధియగుచున్నది. డా॥ బి. సి. రాయ్ గారు చికిత్స చేయుచున్నారు. త్వరలో బొంబాయికి బయలుదేరివెళ్ళ వీలగునని వారు ఆశించుచున్నారు. (అ. ప్రె)

అ. భా. హిందూస్థానీ ప్రచారసభ

వార్ధా, ఫిబ్రవరి 1: వార్ధాలో ఫిబ్రవరి 24, 25 తేదీలలో జరుగు అ. భా. హిందూస్థానీ ప్రచారసభకు గాంధిమహాత్ముడు అధ్యక్షత వహించును. ఈ సభకు హిందీ, ఉర్దూ గ్రంథకర్తలు అహ్వానింపబడుచున్నారని సదరుసభ గౌరవ కార్యదర్శి ఆచార్య ఎస్. ఎన్. అగర్వాల్ గారు ప్రకటించుచున్నారు. (అ. ప్రె)

సం॥ రా॥ కాంగ్రెస్ నాయకుల విడుదల

అలహాబాదు, ఫిబ్రవరి 1: శ్రీ జ్వాలాప్రసాద్ జిగ్యాసు ఎమ్ ఎల్. ఏ., గారును, అ. భా. కా. సంఘ కార్యదర్శి దశరథప్రసాద్ ద్వివేదీగారును నేడు నైనీ సెంట్రల్ జైలునుండి బేషర్తుగా విడుదల కాబడిరి. (అ ప్రె)

శ్రీమతి పూర్ణిమా బెనర్జీ

అలహాబాదు, జనవరి 31: ఆరు నెలల శిక్ష సమాప్తించినమీదట యిటీవల నైనీ ఎర్వాడా చెరసాలనుండి విడుదల కాబడి శ్రీమతి పూర్ణిమా బెనర్జీపతి నిన్న సాయంత్రం యిచ్చటికి వచ్చెను. (అ. ప్రె.)

లక్ష్మీకాంతం హత్య కేసు

భాగవతర్, కృష్ణన్‌ల జామీను రద్దుకు హైకోర్టులో దరఖాస్తు

చెన్నపురి, ఫిబ్రవరి 1: లక్ష్మీకాంతం హత్యకేసులో ముద్దాయిలు ప్రస్తుతం జామీనుపై బయటనున్న త్యాగరాజభాగవతర్ కృష్ణన్‌ల జామీనులు రద్దుచెయ్యాలని క్రౌన్ ప్రాసిక్యూటరు గోవిందమీనన్ గారు మద్రాస్ హైకోర్టులో న్యా॥ హాపెల్‌గారి సమక్షాన దరఖాస్తు చేశాడు. ఫిర్యాదులకు నోటీసు పంపటానికి కోర్టువారు ఉత్తర్వు చేశారు. కేసు ఫిబ్రవరి 9 వ తేదీకి వాయిదా వేశారు.

తండియార్పేటలో అగ్నిప్రమాదం

రెండులక్షల నష్టం

చెన్నపురి, ఫిబ్రవరి 1: తండియార్పేట ఈస్టరికి ఇండియా ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీలో తారు కరుగుతూండగా బాయిలరులో మంటలు లేచి అగ్నిప్రమాదం జరిగింది. నాల్గు గంటలలో మంటలార్చారు. రెండులక్షలు రూ॥లు నష్టం ఉంటుందని అంచనా వేశారు. రూ 1½ లక్షల బీమా చేశారట.

మంత్రిపాలెం రివాల్వరు కేసు

చెన్నపురి, ఫిబ్రవరి 1: మంత్రిపాలెం వాస్తవ్యుడు కొండగల్లి బుచ్చయ్య లైసెన్సులేకుండా రివాల్వరు పెట్టుకొని మరొకరి దగ్గర రివాల్వరును, 14 తోటాలు గల ఒకమూటను ఘంటసాల పురితెగడ్డ, అనగుర్తువానిన యుద్ధమత్స్య నిరోధకరపత్రాలు దాచిన మరో మూటను దాచి పారిపోబూనినందుకు ఆయుధాల చట్టకింద, ఇతర చట్టాలక్రింద బందరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు ముద్దాయికి అరు నెలలు శిక్షనూ, రూ 100 జరిమానాను విధించాడు. దానిపై ముద్దాయి హైకోర్టున రివిజను పిటిషను పేరుకోగా న్యా॥ హాపెల్ గారు ముద్దాయిని నేరస్థునిగా ఎంచి అతనిచేతి సంతకపుశిక్ష పరిపోతుందని శిక్షను తగ్గించారు.

శ్రీ కె. వెంకట్రామరాజుగారు పిటిషనరుతరఫు వాదించారు.

హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణము

సర్వమూర్ధ నువలంబింపవలెనని న్యా॥ సర్ వరదాచారి

లక్నో, జనవరి 30: ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి సర్ ఎస్. వరదాచారి గారు లక్నో విశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర విద్యార్థులసభలో హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణము విషయమై యుపన్యసించుచు శాసనముల సమగ్రస్వరూపమునుగూర్చియు, అంగాంగీ భావమును గూర్చియు, ప్రజలలో విప్లవమును తెచ్చిపెట్టగల స్వభావమునుగూర్చియు చర్చించిరి. బ్రిటిషువారు భారతదేశమునకు వచ్చి కొద్దిమార్పులు చేయుట్టియు, తాత్కాలికమైనట్టియు తమ శాసనములను ప్రవేశపెట్టుటవల్ల అనాదిమండియు దేశములో అనుసరింపబడుచుండిన శాసనములట్టు తొలగినవిషయమై ప్రస్తావించుచు వారిట్లనిరి:

మన శాసనముల అవిచ్ఛిన్నత్వము మధ్య భగ్నమగుటచేత మన ధర్మశాస్త్రమును సంస్కరించు సమస్య, క్రోడీకరించు సమస్య కష్టసాధ్యమైనది. మరియు ఏకత్వమును బోధించు హిందూతత్వ శాస్త్రమునకు భిన్నమైనట్టియు, హేతుబద్ధము కానట్టియు, సంఘమునకు ప్రయోజనకరము కానట్టియు అనేక పాఠములు, వానికి అనేక భిన్నభిన్న వ్యాఖ్యానములు తలయెత్తుట తటస్థించినది. సంస్కరణమునకును, క్రోడీకరణమునకును యిదియే ప్రబలకారణమని సంస్కరణాభిమానులు చెప్పుచున్నారు. 'హిందూ ధర్మశాస్త్రమును సమగ్రంగా క్రోడీకరింపవలెనా లేదా అందుకు ప్రయత్నమే చేయరాదు' అను తమ సూచనను సమర్థించుకొనుటకు ప్రతిస్పర్థులు గూడ దీనినే కారణముగా చెప్పుచున్నారు. మనము మధ్యమార్గము నవలంబింపదగును. మూలదృష్టితోను, విశాల దృక్పథంతోను మనము శాసనములు చేయవలసియున్నది. (అ ప్రె)

సత్యాగ్రహ ప్రకాశిక సత్యాగ్రహ ఆలోచన

ఘనశ్యామదాస్ గుప్తగారి ప్రకటన

వర్ధా, ఫిబ్రవరి 1: అఖిల భారత ప్రతినిధి కార్యనిర్వాహక సంఘం ఈ 8 వ తేదీన ఢిల్లీలో సమావేశమై "సత్యార్థ ప్రకాశ" 14 వ అధ్యాయంపై నిషేధ ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగింపచేయుటకు జరిగిన కార్యకలాపాలను సమీక్షించునదని అధ్యక్షులు ఘనశ్యామదాస్ గుప్తగారు ప్రకటించారు. నిషేధాన్ని తొలగింపచేయుటానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనందున చాలామంది సామాజికులు సత్యాగ్రహం చేయడానికి సంసిద్ధంగా ఉన్నారనీ, ఢిల్లీ సమావేశం ఈ సందర్భంలో ఒక నిర్ణయం చేస్తుందనీ ఆయన ప్రకటించాడు.

స్పెయిలైట్ సంపాదకుణ్ణి కస్టడీలో పెట్టారు

పాట్నా, ఫిబ్రవరి 1: 'స్పెయిలైట్' పత్రిక సంపాదకుడు శ్రీ మురళీ మనోహరప్రసాద్ కలకత్తానుంచి ఇవ్వాళే తిరిగి వచ్చాడు. రావడంతోడనే పోలీసువారు ఆయనను కస్టడీలో పెట్టారు. ఈయనను స్వగ్రామమైన చాప్రాతీసుకుపోయి అక్కడ ఇంటర్న్ చేస్తారు.

బొంబాయిలో పాల సరఫరా

బొంబాయి, ఫిబ్రవరి 1: 6 సంవత్సరములలోపు పిల్లలకు, గర్భిణులకు, పిల్లకట్టులకుగాను బొంబాయి ప్రభుత్వమువారు యింకా 200 పాల పంపకం కేంద్రములను ప్రారంభించిరి. వీనిలో పాలు చవకగా అమ్మెదరు. ఇందువల్ల యింకా 12 వేల మందికి మొత్తం 60 వేలమందికి మంచిపాలు చవకగా లభించును. (అ. ప్రె)

కలకత్తాలో నిరాధారుల మరణములు

కలకత్తా, ఫిబ్రవరి 1: నిన్న కలకత్తా అనుపత్రులలో యిద్దరు నిరాధారులగు రోగులు మరణించిరి. ముస్తరిని త్రొక్కగా చేర్చుకొనిరి అని ఒక పత్రికా ప్రకటన తెలుపుచున్నది.

రైల్వే ఉద్యోగులపై దుర్వ్యయ నేరం

ఎం. ఎస్. ఎం. రైల్వే సుమస్తాలు సూర్యనారాయణ, తంగవేలు, రామప్ప అనువారలు తప్పులెక్కలువ్రాసి రూ 2వేలదాకా దుర్వ్యయం చేశారని మేజస్ట్రేటు జయరాం నాయుడుపద్ద కేసు పెట్టారు. ఫిబ్రవరి 9 వ తేదీకి కేసు వాయిదా వేశారు.

ఉద్యోగవార్తలు

చికాకోల్ డివిజను జాయింటు మేజస్ట్రేటు సబ్ కలెక్టరు పాలెం ఐ. సి. ఎస్. గారు కృష్ణాజిల్లా బెజవాడ డివిజనుకు బదిలీ చేయబడ్డారు.

FOR SALE

INDIAN & FOREIGN CORKS of different sizes, Horn Combs and Ivory Articles.

Cheap rates and liberal agency terms. Apply to:—

COCHIN TRADING CO., Ernakulam.

వేలం నోటీసు

శ్రీకాకుళం సబు కోర్టులో

O. S. 54/37 E. P. 5/45

డిక్రీహోల్డరు:-నల్లాసబూ పన్నాయుడు.

జడ్జిమెంటు డెబ్టరు:—గట్టి చిరంజీవులు వగయిరాలు.

ఈ నెంబరులో డిక్రీహోల్డరు డిక్రీ మొత్తం రాబట్టే నిమిత్తం జడ్జిమెంటు డెబ్టర్ల తాలూకు అక్కిరాపల్లి చిన్నయ్యల్లి పేట, సంతకవిటి, గాజిపాడు గోవిందపురం, ముకుందపురం గ్రామములలోని భూములు వేలంకు తీసుకొని వచ్చినారు గావున వలసిన వారు చదరాస్తులు విషయమై పూర్తి వివరములు డిక్రీహోల్డరు వకీలుగారి ఆఫీసులో కనక్కుని తే 19-3-1945 దిని వేలంలో పాడుకోవలెను.

జి. వి. ఆర్. జోగరావు,

డిక్రీహోల్డరు తరఫు అడ్వకేటు

తాల్వార్ 'T' కస్తూరి

వైద్యులు, హకీములు, అసోసియేషన్ ప్రెసిడెంటు ఒకసారివాడి 'T' కస్తూరి, మార్కెటులో వున్న అన్ని రకాల కస్తూరికంటె శ్రేష్ఠమైనదనికనుగొనియున్నారు

K. L. TALWAR & BROS, Ludhiana.

ఉచితము

1945 దయరీ క్యాలెండరు, మా మెట్రో న్యూగోల్డుఆభరణములను వ్యాప్తిపరచుటకుగాను, 1945 సం॥నకు దయరీ క్యాలెండరు ఉచితముగా నిచ్చుటకు నిశ్చయించినాము. నేడే ఆభరణజీలాంపిల్సుకు దయరీ క్యాలెండర్లకు వ్రాయుడు.

Crystal Commercial Co.,
K C. Amritsar.



సిబాకా

వైన్ హల్లర్ స్క్రీన్స్ సంజ్ఞ 1, 7 మంచి పెంపకపు తయారైనవి. మన్నికకలవి. మీ వర్తకులవద్ద కొనండి. లేక, ఇండస్ట్రీస్ అండ్ ప్రైడ్స్ కార్పొరేషన్ 109, మింట్‌స్ట్రీట్. మద్రాసు వద్ద కొనండి.



ASOKARISTA

the female's friend

Kaviraj N. N. Sen & Co. Ltd.

18-1 & 19, LOWER CHITPUR RD. CALCUTTA

లోకల్ స్టాకిస్టులు—రవి అండ్ కో, బందరుపేట



మద్రాసు ప్రెసిడెన్సీ డిస్ట్రిబ్యూటర్లు:

పాప్యులర్ స్వదేశీ స్టోర్సు,

తిరువల్లిక్కేణి, మద్రాసు.

'OPIL'

OFFERS

SULPADIAZINE

(AMERICAN)

Released by Government of India for Civil Requirements through

ORIENTAL PHARMACEUTICAL INDUSTRIES, Ltd.,

Since there is a limited stock available in packings of 1,000, 100 and 25 tablets, please forward your orders immediately to:

ORIENTAL PHARMACEUTICAL INDUSTRIES, Ltd.,

45/47, APOLLO STREET,

FORT, BOMBAY.

నామ్యమే యెప్పుడును ప్రధానమైనది



టోష్ టీ

A. TOSH & SONS, CALCUTTA

ఏజంట్లు:—దాల్మియా ట్రేడింగ్ యేజన్సీ,

23, సైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

-:అత్యద్భుత జ్యోతిషము:-

ఒక అచ్చాపీసునకుబోయి హస్తరేఖలు స్పష్టముగా కనబడునట్లు 2 అరచేతుల ముద్రలు పంపినచో జనన తేదీ, లగ్నము, వారము, నక్షత్రము, రాశి, అంకచక్రరవిశాశేషము సరిగా వ్రాసి తన్వాతి 24 పలుకులకు రు. 8-0-0 లు అగును. అందుకు అడ్వాన్సు రు. 4/- లు ముందుగా హస్త ముద్రలలో పంపవలెను. వెంటనే జనన తేదీ వగయిరాలు కనిపెట్టి దాఖలాకొరకు 4 లేక 5 పలుకులు ముందు రాశి అంకచక్రములు నగయిరాలతో పంపబడును. అవి నచ్చినపిమ్మట 24పలుకులువ్రాసి మిగత రు. 4-0-0 లు వి. పి. గా పంపెదము. హస్తరేఖలుకోటాటు యించుమించుగా ప్రస్తుత వయస్సుగూడ తెలుపవలెను. హస్తరేఖలు స్పష్టముగా పంపనివారు మా గ్రామమునకు రావలశియుండును:— ఆకెళ్ల వెంకటశాస్త్రి, గోపాలపురము & పోస్టు, (దయా) తణుకు తూర్పుగోదావరిజిల్లా. (M. & S. M. Ry.)



మూలవ్యాధిని యెందుకు రూపుమాపకూడదు?

జాంబక్ అద్భుతముగా ఉపశమింపజేస్తుంది

ప్రాణాంతకమైన ఆ వ్రేగుల జబ్బు, మూలవ్యాధినుంచి విముక్తులుకండి. దుర్భరమైనమంట, ఎడతెగని రక్తస్రావాన్ని అశ్రద్ధచేసి నీరసించకండి. అద్భుతమైన యీమూలికా అంజనము పడిన నలలపై అద్భుతముగా పనిచేస్తుంది. బాధను, రక్తస్రావాన్ని అరికట్టి మూలవ్యాధిని మటుమాయం చేస్తుంది. కాబట్టి యీకమీచట అశ్రద్ధపడకండి. అనుదినం జాంబక్ అంజనాన్ని వాడండి

ఏజంట్లు:—బాబా అండ్ కో., పాక్కుటౌన్, మద్రాసు.

ఎల్లప్పుడు జాంబక్ వాడుడు

ZAM-BUK

ఇందు జంతువుల క్రొవ్వు లేదు

ముచ్చటైన 3-వ వారము

ఫిబ్రవరి 2 శుక్రవారంనుంచి

సాగర్ లో

శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు
మరిదినములు 2 ఆటలు,
సా॥ 6 15, రా॥ 9 30 గంటలకు.

మోతీలాల్, చార్లీ, చంద్రమోహన్, స్వర్ణలత, చంద్రప్రభ నటించిన

సౌభాగ్య పిక్చర్సువారి సంగీతచిత్రం

సోనాక్

ప్రేమ, త్యాగములతో కరుణా పరిపూరిత మగు కథ. మనోహరమగు పాటలు, డాన్సులు తప్పక మీ కుటుంబముతోను, మిత్రులతోను వచ్చి చూడుడు.

★ స్టార్ ★

న్యూ థియేటర్సువారి సుప్రసిద్ధ చిత్రములను కొన్నింటిని చూచి ఆనందించ మిమ్ము ఆహ్వానించుచున్నది. ప్రతిదినం మూడు షోగ్రాము!
ఫిబ్రవరి 2 శుక్రవారం నుంచి
ప్రదర్శనము 2 ఆటలు, సా॥ 6-30 రా॥ 9-30 గంటలకు. ఆదివారములు మాటినీ మ॥ 3-15 గం

ఫిబ్రవరి 2, శుక్రవారం

"భూప్ ఛాన్"

ఫిబ్రవరి 3, 4 శని, ఆదివారములు

"డాక్టర్"

ఫిబ్రవరి 5, సోమవారం

"ఆంధీ"

ఫిబ్రవరి 6, మంగళవారం

"హార్జీత్"

మీ డైరీలో గుర్తుపెట్టుకొనండి:
ఫిబ్రవరి 9 శుక్రవారం నాడు న్యూ థియేటర్సువారి "మైసిస్టర్" (నాసోదరి) విడుదలచేయబడును. ఇందు తగుఏర్పాట్లు చేయుటకై ఫిబ్రవరి 7, 8 తేదీలను ప్రదర్శనము లుండవు.

ఇక్కడ ఇదే తొలిసారి అతివైభవంగా విడుదలగుచున్నది.

ఫిబ్రవరి 9—వ తేదీ, శుక్రవారం

★ స్టార్ లో ★

న్యూ థియేటర్సువారి అపూర్వచిత్రము

"మైసిస్టర్"

(నాసోదరి)

దర్శకుడు: హేంచందర్.
సంగీతము: పంకజ్ మల్లిక్.
కథకుడు: వినయ్ ఘటర్జీ.

సైగల్ సంగీతం వినండి: "దేవదాస్" నుంచి ఇంత వరకెతుకు పాడిన పాట లన్నీ ఒక ఎత్తు. ఇప్పుడు పాడే దొక ఎత్తు!

నటీనటుల మనోహర నటనా చాతుర్యం చూడండి: * సుమిత్రా దేవి * అక్తార్ జి హాన్ * నవాబ్ * సూక్తిధార * చంద్రావతి * దేవీముఖర్జీ

(ఎ.సి.ఎఫ్.ఇ.విడుదల) బొంబాయిలో ఇప్పుడు విజయవంతముగ రెండవవారం నడచుచున్నది.

ఈ

వనిత బేగం ప్యారా

బొంబాయిలో
అంతులేని ప్రేక్షకప్రజకు
నపూర్వముగా అలరించుచున్న
క్రొత్తతార....
ప్రేమ్ అదీబ్
సితారా
లతో నటించుచున్నది.

డిస్ట్రిబ్యూటర్లు:
ప్రేమన్ పిక్చర్స్, (బెంగుళూరు సిటీ)

శ్రీకాకుళం సబ్ జడ్జికోర్టులో

O. S 3/39 E. P 32/44

డిక్రీహోల్డరు:—పీర్జీ విక్రామ్.
జడ్జిమెంటు డెట్టరు:— శ్రీ గోపినాథ లక్ష్మీ పాత్రో వగయిరాలు.

పై నెంబరు అమలు మొత్తం రాబట్టే నిమిత్తం వారి ప్రతి చుల తాలూకు పార్వతీపురం సబ్ రిజిస్ట్రారు యిల్లాకు జగన్నాథపురం వగయిరా యెనిమిది గ్రామములలో యున్న సుమారు య 332-48 ట్లు పరిమితి గల మెట్టు మెరక పల్లం భూములు యెనిమిది లాట్లుగా పై కోర్టువారి యెదుట తే 12-3-45 దిన వేలం వేయించుచున్నాడు. పాడుకొనదలచినవారు వాయిదానాడు పై కోర్టువారి యెదుట హాజరయి పాడుకొనవచ్చును.

లాటు నెంబరు	గ్రామం పేరు	విస్తీర్ణం	సర్కారువారి పాట
1 లాటు	జగన్నాథపురం	యం 16-0 ట్లు	రు 3,200
2. లాటు	కోటిపాం	,, 258-93 ట్లు	,, 25,000
3. లాటు	పరాంపురం అగ్రహారం	,, 23-0 ట్లు	,, 1,200
5. లాటు	నిశ్శంకుపురం అగ్రహారం	,, 6-75 ట్లు	,, 1,000
7 లాటు	ధనుంజయపురం	,, 7 0 ట్లు	,, 700
8 లాటు	క్రిష్ణపల్లి	,, 6.79 ట్లు	,, 665
9. లాటు	లక్ష్మీ నారాయణపురం	,, 3.0 ట్లు	,, 1,800
10. లాటు	కొత్తవల్స	,, 1-0 ట్లు	,, 500

పి. సీతారామయ్య,
డిక్రీహోల్డరు తరపు అడ్వకేటు.

డా॥ రాధాకుముద ముఖర్జీ

సర్ వరదాచారిగారి ప్రశంస

లక్నో, జనవరి 31: ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి గౌరవ సర్ ఎస్. వరదాచారి గారు నేడు లక్నో విశ్వవిద్యాలయములో డా॥ రాధాకుముదముఖర్జీ ఉపన్యాస పీఠమును ప్రారంభించిరి. డా॥ ముఖర్జీగారి పరిశోధనలను శ్రీ వరదాచారిగారు ప్రశంసించుచు భారతదేశ ప్రాచీన ఘనతను జాతి భావితరులు అర్థంచేసుకొనునట్లును, గర్వపడునట్లును చేసిన ముఖర్జీగారికి దేశము కృతజ్ఞతాబద్ధమై యున్నదని చెప్పిరి. రాజా సర్ మహారాజసింగుగారు డా॥ ముఖర్జీగారి సర్వతోముఖ పాండిత్యమును ప్రస్తుతించిరి. ప్రాచీన భారతదేశ చరిత్రవిషయమై ఆయన గైకొనుచున్న శ్రద్ధనుగూర్చి ప్రస్తావించిరి.

తన పనిని ప్రశంసించినందులకు డా॥ ముఖర్జీగారు ఉపన్యాసకులకు కృతజ్ఞత వెల్లడించిరి. ప్రాచీన భారత వాఙ్మయము, చరిత్రను పునరుద్ధరింపవలెనని ఉద్బోధించిరి. (ఆ. ప్రె.)

ఒకే కేంద్రప్రభుత్వం ముస్లింలీగు ఒప్పుకోదు

లియాఖతాలీఖానుగారి ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 1: హైదరాబాదులో ఇత్తిహాదుల్ ముస్లిమీన్ వారు స్వలాంవారొసంగిన విందు సందర్భంలో ఉపన్యసిస్తూ ముస్లింలీగు కార్యదర్శి నవాబ్జాదా లియాఖత్ అలీఖానుగారు ముస్లింలకు కేంద్రంలో నూటికి 80 వంతులు ప్రాతినిధ్యం ఇచ్చినా ఒకే కేంద్రానికి ముస్లిములు అంగీకరించరన్నారు. నూటికి ముస్లిములకు 40, హిందువులకు 40 తక్కిన మైనారిటి సంఘాలకు 20 వంతున స్థానము లిచ్చి కేంద్ర శాసనసభను పునర్నిర్మాణం చేస్తే ముస్లింలీగు అంగీకరిస్తుందా అని అడిగిన ప్రశ్నకిది సమాధానం.

రమేశదత్తు హేబియస్ కార్పస్ దరఖాస్తు

అలహాబాదు హైకోర్టువారు కొట్టివేసిరి

అలహాబాదు, జనవరి 30: ఆగ్రాజైలులో డిటెన్యూగా నున్న శ్రీ రమేశదత్తు పలివాల్ పక్షమున డా॥ కే. ఎన్. కట్జూగారు పెట్టిన హేబియస్ కార్పస్ దరఖాస్తును నిన్న అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కొట్టివేసెను. (అ. ప్రె.)

మీర్జాయిస్మాయిల్ సతిని మోసగించుట

లక్ష రూపాయలసొత్తు నష్టం

బొంబాయి, జనవరి 31: జయపూరు దివానగు మీర్జా ఇస్మాయిల్‌గారి భార్య బెంగుళూరునుంచి నిన్న బొంబాయికి వచ్చింది. విక్టోరియా టెర్మినస్ స్టేషనులో దిగగానే ఆమెను సందర్శించటానికి కొందరు స్నేహితులు వచ్చారు. వారితో ఆమె మాట్లాడుతూ ఉండగా తనచేతులో ఉన్న పర్సును తన నౌకరు చేతికి యిచ్చింది. దానిలో ఎంత విలువగల సొత్తు ఉన్నదో ఆ నౌకరుకు తెలియదు. అతడు పూర్వమే ఒకడు చాలా ఘరానా మనిషిలా భరించి దాదార్ స్టేషనులో నౌకరు కూర్చునే పెట్టెలోకి ఎక్కాడు. తాను ఇస్మాయిల్ సతికి చాలా ముఖ్యుడైన స్నేహితుడనని ఆ మె నౌకరుతో చెప్పాడు. బొంబాయి స్టేషనులో దిగిన తరువాత ఆ నౌకరువద్దకు ఆతడువచ్చి ఇస్మాయిల్ సతి పర్సును తీసుకొని రమ్మన్నదని చెప్పి అడిగి తీసుకొని ఆపర్సుతో ఆ జనసమూహంలో అతడేమై పోయాడో తెలియలేదు. ఆ పర్సులో లక్ష రూపాయిల విలువగల ఆభరణం ఉన్నది. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. (అ. ప్రె)

మాజీ ఇండూరు రాణి పునర్వివాహము

వరుడు పోర్టుమాన్

కాలిఫోర్నియా, జనవరి 31: ఇండూరు మహారాజాగారి అమెరికన్ భార్య ఈరోజున ముప్పయి సంవత్సరాలవయస్సుగల పోర్టుమాన్‌ను పెండ్లిచేసుకొంది. కిందటి జులయిమాసములో మహారాజుగారితో చేసుకొన్న వివాహము ఈమె రద్దుచేయించుకొన్నది. ఆ వివాహము రద్దు అయినప్పుడు మహారాజాగారికి కాలిఫోర్నియాలో ఉన్న థ్రీరాష్ట్రి ఆమెకే సంక్రమించింది. ఆ మహారాజుగారికి పుట్టిన పదేళ్ల కూతురున్నూ ఉంది. ఆ వివాహము రద్దుఅయి పోయిన కొన్ని గంటలకే మహారాజాగారు మరొక అమెరికన్ స్త్రీని యూఫీమియా క్రేన్ అనే ఆమెను తిరిగి వివాహము చేసుకొన్నారు.

మరియొక యుద్ధం లేకుండ చేయుడు

అర్థర్ మూర్‌గారి సూచనలు

కలకత్తా, జనవరి 31: ముందు మరియొక యుద్ధము జరగకుండ అరికట్టవలసినట్లు చేయగలనని ఉద్యోగి చుమ్ట్రేస్ మెన్ పత్రికకు శ్రీ ఆర్థర్ మూర్‌గారు నేటి రాత్రి ఈ క్రింది బ్రాడ్‌కాస్టు ప్రసంగము గావించిరి:

ఈ ప్లానును మంచిదని, ఆ ప్లానును మంచిదని ఉద్రేకముతో వాదిచుటవల్ల ముందు మరియొక యుద్ధము జరగకుండ మనము చేయజాలము. మానవజాతి భవిష్యదభ్యుదయమును గాఢముగా కాంక్షించునప్పుడే, ప్రపంచమునందలి అన్ని దేశములవారు సమరసభావమున నున్నప్పుడే ప్రపంచశాంతి యుండగలదను భావప్రపూరితులై యున్నప్పుడే ముందు యుద్ధము లేకుండ చేయగలము. ప్రపంచ సౌభాగ్యముకంటె తమ తమ సర్వాధిపత్యమును నిల్వబెట్టుకొనుటయే ఎక్కువగా తలచు దేశములవారను, ఒండొరులను జాతి జనూయాగ్రస్తులైన జాతులవారను ప్రపంచ భద్రతకై యేర్పరుచు సంస్థ కేవలము అతుకుల బొంతవంటిదిగా నుండును దీనివల్ల చిన్నచిన్న తగాదాలు పరిష్కరమైన కావచ్చును. కొంతకాలమువరకు అధికార శాసనబద్ధమైన శాంతి యేర్పడినేర్పడవచ్చును కాని ఒక గొప్పయుద్ధమునుమాత్ర మది వారింపజాలదు. ఎందువల్లననగా, యుద్ధబీజములు మానవుహృదయములలో నున్నవి కేవలము శాసనసంబంధమగు నిబంధనల ద్వారా వానిని తొలగింపజాలము. జెర్మనీకు, గ్రీసు, పోలెండు మున్నగు దేశములలో యుద్ధానంతర మేర్పడునష్టములు రూపొందుచుండుట యివరకే మనము గాంచుచున్నాము. ఆర్థిక విప్లవమునగాని, జాజ్వల్యమానమగు జాతీయతత్త్వమునగాని ప్రత్యేకస్థానం లేకపోవుటయే యిందుకు కారణము. అట్లాంటిక్ ఛార్టరుకుగాని, డంబర్టన్ ఓక్స్ ప్రణాళికకుగాని గ్రీసులు, పోలులు ప్రాముఖ్య మొసంగుచున్నారని తలచనెడల మనలను మనమే మోసపుచ్చుకొనుచున్నారని చెప్పవలెను. కొన్ని ప్రభుత్వముల కూటమి యగు ఒక జాతీయ సమితి, యిప్పటికంటె పెద్ద యుద్ధములకు, యిప్పటికంటె యెక్కువ సన్నాహ మవసరమగు యుద్ధములకు త్రోవజూపును.

ముందు యుద్ధము జరుగునెడల నది ఒక ఖండమునకు మరియొక ఖండమునకు జరుగు యుద్ధమైయుండును. అది అమెరికాపైనగాని, ఐరోపాఖండమునందలి తటికిని మధ్య జరుగు యుద్ధముగానో ప్రాచ్య పాశ్చాత్యఖండములమధ్య జరుగు యుద్ధముగానో వుండును. మానవకోటి యిటుల కనుకూలురుగా నుందురని నేను తలపను. కనుక మన సంకటముల మూలకంగా, మన ప్రతినిధులకు వోటుండు ప్రపంచ ఫెడరేషను నొకదానిని తప్పనిసరిగా యేర్పరుచుకొనవలసినవారమయ్యెదము. (అ. ప్రె)

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 2:

వేరుసెనగ: (531 పౌ॥ రా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినొవస్సు డిలీ అపీనువెం 65-0-0 65-8-0 వేరు సెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం 168-0-0 ఎక్సు పెల్లర్ (పేల్స్ టాక్సుతోసహా) 175 టు 176 పెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1-కి స్టాకులేదు కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0: 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుల గంది 200-0-0. పత్తి: కాన్పూరు 51-0-9 51-11-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (పిల్లరధర) 47-12-0 పెట్టా బంగారు తులం 69-4-0. పీమవెండి తులము 100-కి (రెడి) 125-0-0 తులం వెండి 1-కి 1-4-6 పేల్సుటాక్సు ప్రత్యేకం.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 1:

న్యూయార్కు దూది: మార్చి 21.75 / 21.75 మే 21.60 / 21.60 జూలై 21.18 / 21.18 అక్టోబరు 20.52 / 20.52 డిసెంబరు 20.44 / 20.46 జనవరి 20.38 / 20.38 మార్చి 20.34 / 20 39 మే 20.25 / 20.30 జూలై — —

మిడ్లింగ్ హాజరు	22.08
మార్చి (గరిష్ఠధర)	21.85
(కనిష్ఠధర)	—

బొంబాయి వాయిదా ధరలు

నేటి ముగింపు వెల	21.30
నిన్న ..	21.22
నేటిప్రారంభం వెల	21.18
నిన్న ..	21.31

ఫిబ్రవరి 2: బొంబాయి ధరలు:

	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
జరిలా దూది మార్చి	443 12	443-4
.. మే	453-8	453-12
వెండి హాజరు	121-6	123-1
.. నెలిక్కెంటుబటువాడా	120-5	123-0
బంగారు హాజరు	66-2	69-5
.. నెలిక్కెంటుబటువాడా	67-13	69-0
నవరను	46-12	48-0

నగరంలో సినిమాలు

సాగర్— "గోల్"
వెల్లింగ్టన్ "కాదంబ"
స్టార్—"డాక్టర్"
పారగన్—"తాసిల్దార్"
ప్రభాత్—"రాజరాజేశ్వరి"
బ్రాడ్వే—"హరిదాస్"
క్రౌన్—"మంగమ్మ"
కినూ సెంట్రల్—"మనోన్మణి"
సెలెక్టు—"ప్రభావతి"
సరస్వతి—"ధూలోకరంభ"

ఇంగ్లీషు ఫిలింలు

Casino— 'Tales of Manhattan' (Charles Boyer, Rita Hayworth, Ginger Rogers)

Minerva — 'Up In Arms' (Danny Kaye, Dinah Shore)

New Elphinstone—'Tall in the Saddle' (John Wayne, Ella Raines)

New Globe—'Secret Command' (Pat O'Brien, Carole Landis)

Roxy—'Karma' (Devikarani, Himansurai)

WestEnd—'Pygmalion' (Leslie Howard)

మదరాసు రేడియో

ఫిబ్రవరి 4 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30, మ॥ 2-10 వి. వి. రామన్. ఉ॥ 9-0 హరిశ్చంద్ర (తమిళ రికార్డులు) మ॥1-0; రా॥8-0 యస్. జయలక్ష్మి. మ॥ 2-30 ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. 3-0 కృష్ణప్రేమ (తెలుగుటాకీ) సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 8-45 పరూర్ ఏ. సుందరమయ్యర్ (వీణేలు) 7-25 శ్రోతల పరిచయం, రా॥ 8-30 యూనివర్సిటీలకై ప్రసారం. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు. రా॥ 9-30 యూరోపియను సంగీతపు రికార్డులు.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 8-30 యం. యస్. మోహనాంబాళ్. 6-0; రా॥ 8-0 వాలాడి యం. రుక్మిణి (మురళి) రా॥ 10-0 రికార్డులు.

గుంటూరు పత్రికా రచయితల సంఘము

జనవరి 29: గుంటూరుజిల్లా పత్రికా రచయితల సంఘము ఈదినము శ్రీయుత పరిగి హనుమంతరావుగారి అధ్యక్షతన క్రింద సమావేశమై ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడెను.

(1) ఈ సంఘము వారు పండిట్ ఉమ్మర్ అలీషా ఎం. ఎల్. ఏ, గారి అకాల మరణమునకు తమ హృదయపూర్వక సంతాపమును వెలిబుచ్చుచు వారి హిందు, ముస్లిం ఐకమత్యమునకు చేసిన సేవను స్తుతించుచు, వారు తెలుగు వాఙ్మయమునకు చేసిన అపార సేవను కూడా గుర్తించారు.

(2) చిత్తూరు, అస్సీ, ఖైదీల ఉపశమన తప్పించవలెననియు, కాంగ్రెసు వర్కింగ్ కమిటి సభ్యులను, ఇతర రాజకీయ ఖైదీలను విడుదల చేయవలెనని వైస్రాయిని కోరారు.

(3) అఖిలభారత పత్రికాసంపాదకుల అధ్యక్షులు జనాబ్ సయ్యద్ బ్రెల్వీగారు పంపిన జవాబుకు వారికి వందనము లర్పించుచు, వారు పత్రికా రచయితల జీతముల విషయము చేసిన సూచనలను, మద్రాసు రాష్ట్రములోని పత్రికాధిపతులు అమలులో పెట్టవలెనని కోరారు.

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు
అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలెట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

Edited, Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street, G. T, Madras.

GOOD SHINING! TEL STARLO! BEST QUALITY!! ESTD. 1932 CHEAP RATES!!!

INDIAN STARLO DIAMONDS REGD.

SIZE		
2, 3, 4, 5, 6, 7, 8, 9	100 Rs.	25
2½, 3½, 4.5	"	17
6.7.8.9 & 10	"	15
11 To 20	"	14

TELAYATHA JESUBRAMANIA CHETTIAR JEWELLER TRICHINOPOLY

ORDER WILL BE SENT ACCORDING TO MARKET FLUCTUATIONS

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

కాళహస్తి, కోటప్పకొండ, శ్రీశైలము, మహానందిక్షేత్రములలో

మహాశివరాత్రి ఉత్సవము

మహాశివరాత్రి ఉత్సవసందర్భమున కాళహస్తి, నరసారావుపేట, నంద్యాల, గాజులపల్లెలకు పోదలచినయాత్రికులకు యుద్ధమువలన ఏర్పడిన పరిస్థితులవలన రైళ్ళలో అసౌకర్యముగా చోటు ఏర్పాటుచేయజాలరనియు, ఎట్టి స్పెషల్ రైళ్ళను నడుపజాలరనియు, రైలు రేట్లలో ఎట్టి తగ్గింపులను చేయజాలరనియు రైల్వే పరిపాలకవర్గమువారు తెల్పుచున్నారు.

కాబట్టి ఈ ఉత్సవమునకు కాళహస్తి, నరసారావుపేట, నంద్యాల, గాజులపల్లెలకు ప్రయాణముచేయుదలచి ప్రజలకు వారి సౌకర్యార్థమే గట్టిగా నలవో ఇవ్వడమైనది.



అన్నిచోట్లా పారిస్వజముల ప్రశంసయే!

మా కమలములు మిక్కిలి ప్రశస్తమైనవి
నమ్మకమైన నీల్ ప్యాకెట్లు.
మా పుష్పాలోని వ్యాపారులవద్ద లభిస్తాయి.
T.S.తంగవేలుపిల్లై & G.K.సుందరరాజన్
షరాపు వ్యాపారము:
పెద్ద బజారు: తిరుచినాపల్లి:

NCL

మచిలీపట్టణము
మద్రాసు

భారతీయ రసాయనిక పరిశ్రమలలో గొప్ప ప్రగతి

రసాయనిక పదార్థాలను ఉపయోగించే ప్రతి ఒక్కరియొక్క అవసరాలన్నిటిని

తీరుస్తుంది

పరిశ్రమలో
వస్త్రములు, కాగితము, రబ్బరు, చక్కెర, సిమెంటు, సబ్బులు, మైనము వస్తువులు మొదలయిన వాటిలోను

వైద్యములో
మందులకు ఉపయోగించే ప్రధాన రసాయనిక వస్తువులు, ఔషధులు మొదలయిన వాటిలోను

వ్యవసాయములో
పైరు సంటలకు నాదే సాధారణ ఎరువులు, ప్రత్యేక ఎరువులు, క్రిమినాశక పదార్థాలలోను

ఇండియాలోనాటికే పెరుగుతూ ఉన్నరసాయనిక పరిశ్రమ అవసరాలకు ఇండియాలో అనంతంగా ఉన్నమూలస్థానాలలో లభ్యమయ్యే ముడిపదార్థాలను మాత్రమే

ఉపయోగిస్తుంది

NCL

నేషనల్ కెమికల్స్ లిమిటెడ్
మద్రాసు

స్థాపితము 1905



బావుటా మార్కు

తేయాకు

ఎమ్. పాపీబేసేట్ & సన్స్ లిమిటెడ్ మద్రాసు